## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 212 | volume: 1, Issue: 212 | ఆదివారం 01 మార్చి 2026 పేజీలు : 8 వెల : 3.00


## హెచ్‌పీవీ టీకా కార్యక్రమానికి దేశవ్యాప్తంగా శ్రీకారం




**అజ్మీర్:** మహిళల ఆరోగ్య పరిరక్షణ దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హ్యూమన్ పాపిలోమా వైరస్‌ను అరికట్టేందుకు దేశవ్యాప్తంగా ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని ప్రారంభించింది. రాజస్థాన్‌లోని అజ్మీర్ నగరంలో జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ మహత్తర యత్నానికి శ్రీకారం చుట్టారు. మహిళల్లో అధికంగా కనిపిస్తున్న గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో పాటు మరికొన్ని నివారించదగిన క్యాన్సర్ రకాల్ని తగ్గించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 14, 15 సంవత్సరాల వయస్సున్న బాలికలకు 'గార్డాసిల్' టీకాను ఉచితంగా అందించనున్నారు. ఈ టీకా హెచ్‌పీవీ వైరస్‌లోని ప్రధాన ప్రమాదకర రకాల నుంచి రక్షణ కల్పిస్తుంది. మొదటి దశలో సుమారు 1.15 కోట్ల బాలికలకు టీకాలు వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆరోగ్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి, టీకా ప్రక్రియను పర్యవేక్షించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమం కేవలం టీకా పంపిణీతో మాత్రమే పరిమితం కాకుండా, మహిళల్లో క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించే దిశగా కూడా ముందుకు సాగనుంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది కలిసి బాలికలకు టీకా అవసరంపై అవగాహన కల్పించాలని కేంద్రం సూచించింది. గర్భాశయ క్యాన్సర్ పూర్తిగా నివారించగలిగే వ్యాధి కావడంతో ముందస్తు రక్షణ చర్యలే ఉత్తమ మార్గమని నిపుణులు చెబుతున్నారు. దేశంలోని ప్రతి బాలిక ఆరోగ్యవంతంగా ఎదగాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని ప్రభుత్వం తెలిపింది. దీర్ఘకాలికంగా మహిళల ఆరోగ్య సూచికలను మెరుగుపరచడంలో ఈ టీకా కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## శారదా పీఠం భూముల నిర్ణయంపై హర్షం: హరీశ్ రావు



**-జలమండలి కేటాయింపు రద్దు ధర్మ విజయమని వ్యాఖ్య....**
**-17 ఎకరాల భూమి కేటాయింపుపై ప్రశ్నలు....**
**-ప్రజాప్రయోజనాల కోసం పోరాటం కొనసాగిస్తామని హెచ్చరిక....**

**హైదరాబాద్:** కోకాపేటలోని శారదా పీఠంకు కేటాయించిన భూములను తిరిగి పీఠానికే కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేయడంపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం శుభపరిణామమని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమ వేదికగా స్పందించిన ఆయన, ఇది భక్తుల విజయమని అభిప్రాయపడ్డారు. శారదా పీఠం భూములను జలమండలికి కేటాయించిన నిర్ణయాన్ని రద్దు చేయడం రాజశ్యామలాదేవి అమ్మవారి కృపతో జరిగిన ధర్మ విజయమని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి సరైన నిర్ణయం తీసుకోవడం స్వాగతార్హమని తెలిపారు. అదే సమయంలో, హెచ్ఎండీఏ ద్వారా నామినేషన్ పద్ధతిలో 17 ఎకరాల భూమి కేటాయింపుపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. స్పష్టమైన ప్రజాప్రయోజన ఆధారం లేకుండా పర్యావరణ నియమ నిబంధనలకు విరుద్ధంగా భూములు కేటాయించారని ఆరోపించారు. ఆ భూమిలో కొనసాగుతున్న క్రషర్ యూనిట్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రయోజనాలకు విరుద్ధంగా తీసుకునే ప్రభుత్వ నిర్ణయాలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని హరీశ్ రావు హెచ్చరించారు. అవసరమైతే ప్రజలతో కలిసి ఉద్యమం చేస్తామని స్పష్టం చేశారు.

## డీఎంకేతో పొత్తు కుదరకపోతే టీవీకేతో కాంగ్రెస్ జట్టు?



**చెన్నై** తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ప్రధాన పార్టీలన్నీ వ్యూహరచనల్లో నిమగ్నమై పొత్తుల గణితంపై లోతైన చర్చలు సాగిస్తున్నాయి. అధికార పార్టీ ద్రావిడ మున్నేట్ర కళగం మరియు భారత జాతీయ కాంగ్రెస్ మధ్య సీట్ల పంపకంపై ప్రాథమిక చర్చలు ప్రారంభమయ్యాయి. ఎన్నికల సంఘం ఎప్పుడైనా షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇరుపక్షాలు ముందుగానే వ్యూహాత్మక నిర్ణయాలకు సిద్ధమవుతున్నాయి. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తమిళనాడు ఇన్‌ఛార్జి గిరీష్ చోదంకర్, తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సెల్వపెరుంతగై, సహ ఇన్‌ఛార్జి నివేదితా ఆల్వా తదితరులు డీఎంకే రాష్ట్ర కార్యాలయానికి వెళ్లి, సీనియర్ నేత టీఆర్ బాలు నేతృత్వంలోని కమిటీతో చర్చలు జరిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 25 స్థానాల్లో పోటీ చేయగా, ఈసారి కనీసం 35 స్థానాలు ఇవ్వాలని కోరుతున్నట్లు సమాచారం. అదనంగా రెండు రాజ్యసభ స్థానాలపై కూడా కాంగ్రెస్ పట్టుబడుతున్నట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. అయితే డీఎంకే వర్గాలు 27 లేదా 28 అసెంబ్లీ స్థానాలు, ఒక రాజ్యసభ స్థానాన్ని మాత్రమే కేటాయించేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అధికారికంగా ఈ అంశాన్ని ఖండించినప్పటికీ, డీఎంకేతో సీట్ల పంపకంపై ఏకాభిప్రాయం కుదరకపోతే టీవీకేతో చేతులు కలపడం అసాధ్యమేమీ కాదని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే ఇండియా కూటమిలో భాగస్వాములుగా ఉన్న డీఎంకే, కాంగ్రెస్ మధ్య దూరం పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. రాబోయే రోజుల్లో సీట్ల గణితం ఎలా మలుపు తిరుగుతుందన్నది తమిళనాడు రాజకీయాల్లో కీలక అంశంగా మారింది.

## మహిళా న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ అవసరం సీతక్క




**-మహిళల న్యాయవ్యవస్థలో భాగస్వామ్యం కీలకం...**
**-భద్రత, గౌరవం, హక్కుల పరిరక్షణపై దృష్టి...**
**-మహిళా న్యాయవాదుల కోసం ప్రభుత్వం కట్టుబాటు...**


**హైదరాబాద్:** హైదరాబాద్‌లో నిర్వహించిన మహిళా న్యాయవాదుల సదస్సు 2026లో మంత్రి దానసరి సీతక్క పాల్గొని ప్రసంగించారు. మాజీ న్యాయవాదిగా తాను పనిచేసిన అనుభవంతో మహిళల న్యాయవ్యవస్థలో భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. న్యాయరంగంలో మహిళల పాత్ర పెరగడం సమాజంలో సమానత్వాన్ని బలపరుస్తుందని సీతక్క తెలిపారు. మహిళా న్యాయవాదుల భద్రత, గౌరవం, హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టపరమైన రక్షణ అవసరమని అభిప్రాయపడ్డారు. న్యాయవాద వృత్తిలో వారు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రభుత్వం గుర్తిస్తోందన్నారు. మహిళా న్యాయవాదుల భద్రతకు సంబంధించి సమగ్ర చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. న్యాయరంగంలో మహిళలకు అనుకూల వాతావరణం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. సదస్సులో పాల్గొన్న మహిళా న్యాయవాదులతో సీతక్క ముచ్చటించి వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. మహిళల సాధికారత దిశగా న్యాయరంగంలో మరింత ప్రోత్సాహం అవసరమని ఆమె అన్నారు.

## ప్రయాగ్‌రాజ్‌లో విద్యార్థి అనుమానాస్పద మృతి



**ప్రయాగ్‌రాజ్:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 22 ఏళ్ల విద్యార్థి అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించడం సంచలనం సృష్టించింది. ఘుర్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చక్ గౌరీశంకర్ నీబి గ్రామంలో ఉన్న ప్రైవేట్ కళాశాల గదిలో సాహిల్ అనే విద్యార్థి మృతదేహం శుక్రవారం గుర్తించారు. అతడు లాల్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోబ్రా తర్వార్ గ్రామానికి చెందినవాడిగా గుర్తించారు. పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం సాహిల్ తుపాకీ కాల్పులకు గురై ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. గదిలోకి చేరుకున్న పోలీసులకు సాహిల్ కుర్చీలో కూర్చున్న స్థితిలో కనిపించాడు. అతని చేతిలో 315 బోర్ పిస్టల్ ఉండగా, అక్కడ కార్ట్రిడ్జ్‌లు కూడా లభించాయి. అతడిని అత్యంత సమీప దూరం నుంచి కాల్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ఘటన స్థలంలో ఇయర్‌బడ్ కూడా లభించడంతో కాల్పులకు ముందు ఎవరితోనైనా మాట్లాడి ఉండవచ్చని అనుమానం వ్యక్తమవుతోంది. సమాచారం అందుకున్న వెంటనే ఏసీపీ కౌంధియారా అబ్దుల్ సలాం ఖాన్ ఫోరెన్సిక్ బృందంతో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. గదిలోని ఆధారాలను సేకరించి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించారు. ప్రాథమికంగా ఇది ఆత్మహత్యగా కనిపిస్తున్నప్పటికీ, అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు. మృతుడు సాహిల్ తండ్రి రేవతి రామన్ శుక్లా వ్యవసాయం చేస్తున్న రైతు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. విద్యార్థి మరణానికి గల కారణాలను వెలికితీసేందుకు కాల్ డేటా, ఇతర సాంకేతిక ఆధారాలను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు.

## లండన్ అగ్నిప్రమాదంలో మరో తెలుగు విద్యార్థి మృతి



**నిజామాబాద్/లండన్:** లండన్‌లోని క్రొయిడాన్ ప్రాంతంలో నాలుగు రోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో మరో తెలుగు విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. మంగళవారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంలో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గొంతి అభిషేక్ మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన నిజామాబాద్‌కు చెందిన సాయి శ్రీకర్‌ను వైద్యులు బ్రెయిన్‌డెడ్‌గా నిర్ధారించారు. సాయి శ్రీకర్ తల్లిదండ్రులు అవయవ దానానికి అంగీకరించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నిజామాబాద్‌లోని శ్రీనగర్ కాలనీకి చెందిన సాయి శ్రీకర్, గొంతి అభిషేక్ ఇద్దరూ లండన్‌లో ఒకే గదిలో నివసిస్తూ చదువులు పూర్తిచేసుకుని పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తున్నారు. ఎంబీఏ పూర్తి చేసిన వీరు ఉన్న నివాసంలో గ్యాస్ లీకేజీ కారణంగా మంటలు చెలరేగినట్లు సమాచారం. లండన్‌లోని డుప్పాస్ హిల్స్ టెర్రాస్ ప్రాంతంలో ఉన్న రెండు అంతస్తుల భవనంలో ఈ ఘటన జరిగింది. గ్రౌండ్ ఫ్లోర్ నుంచి మొదటి అంతస్తుకు మంటలు, దట్టమైన పొగ వ్యాపించడంతో ఇద్దరూ బయటపడలేకపోయినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదం నుంచి బయటపడ్డ మరో విద్యార్థి ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనతో తెలుగు రాష్ట్రాల్లో విషాద వాతావరణం నెలకొంది. విదేశాల్లో ఉన్న విద్యార్థుల భద్రతపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక అధికారులు ప్రమాదంపై విచారణ కొనసాగిస్తున్నారు.

## పేదోడి సొంతింటి కళ నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి




**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి :28 (మన వార్త ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని పేదవాడి సొంతింటి కళ నెరవేర్చినారని ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేశారని ఏఎంసీ చైర్మన్ షేక సాబేరా బేగం గౌస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి లు అన్నారు, ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ముగ్గురికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగా లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని శనివారం గృహప్రవేశాలు చేశారు,ఈ సందర్భంగా లబ్ధిదారులు మా రేపు శారద తిరుపతి, మారేపు లతా దేవయ్య అగుళ్ల స్వామి లు ఏఎంసి చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి స్థానిక సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ లను ఉప సర్పంచ్ పాలకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులను గృహప్రవేశాలకు ఆహ్వానించారు,ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారు త్వరగా ఇందిర ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహప్రవేశాలు చేసుకోవాలని వారిని కోరారు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక నుండి మొదలు బిల్లుల వరకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం పనులను అధికారులతో త్వరితగతిన పూర్తి చేయించడం జరిగిందన్నారు,సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిల్లులు ఇప్పించి గృహప్రవేశాలు చేయించాలని ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ రాంరెడ్డి , ఉపసర్పంచ్ పాలకవర్గం సభ్యులు పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, గోగురి శ్రీనివాస్ రెడ్డి , చేపూరి రాజేశం గుప్తా, బండారి బాల్రెడ్డి మెండే శ్రీనివాస్ యాదవ్ , అందే బాబయ్య అంది దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికి స్వీట్లు తినిపించారు,

## సైన్స్ తోనే మానవ మనుగడ

**–మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్....**

**కరీంనగర్, ఫిబ్రవరి 28,మనవార్త ప్రతినిధి** అదిమానవుడి నుండి ఆధునిక మానవుడిగా మనిషి మారడానికి ప్రధాన కారణం సైన్స్ అని ఇరుకుల్ల మైనారిటీ గురుకుల పాఠశాల /కళాశాల



ప్రిన్సిపాల్ డాక్టర్ కనపర్తి సురేష్ కుమార్ పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఇరుకుల్ల మైనారిటీ గురుకుల పాఠశాల లో సైన్స్ వేళా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు సైన్స్ ద్వారానే సెన్స్ నేర్చుకున్నాడని పేర్కొన్నారు. విద్యార్థులలో జిజ్ఞస పెంపొందించడం వలన భవిష్యత్తు లో శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని అన్నారు. నిత్య జీవితంలో సైన్స్ లేకుండా మానవ మనుగడ కష్టం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సురేష్ కుమార్, శ్రీనివాస్ మాలోత్, తిరుమల, శ్రవణ్, విష్ణు,జూవేరియా, పవన్, వార్డెన్ పకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తిలో ఘనంగా "వీరమల్లు రంజిత్ రెడ్డి" జన్మదిన వేడుకలు



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 28 మనవార్త ప్రతినిధి** ఎల్కతూర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి శాలువలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినేసంతాజి మాట్లాడుతూ వీరమల్లు రంజిత్ రెడ్డి పార్టీ బలోపేతానికి ప్రజాసేవకు అంకితభావంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన సేవా కార్యక్రమాలు ప్రజల సమస్యల పరిష్కారంలో చూపుతున్న చొరవ ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ వేడుకల్లోఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సంతాజి తో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోడిశాల రాజయ్య గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరపు వెంకటేష్ డాక్టర్ బొల్లి పోగు రమేష్ బాబు గొర్రె ఆదాం పాక రమేష్ యూత్ నాయకులు గొడిశాల అర్జున్ గౌడ్ మంద సుమన్ గౌడ్ మండల స్థాయి నాయకులు యువజన నాయకులు మహిళా కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు

## కారు ఢీకొని పారిశుద్ధ్య కార్మికునికి గాయాలు..



**శంకరపట్నం:ఫిబ్రవరి28(మనవార్త ప్రతినిధి)**కారు ఢీకొని పారిశుద్ధ్య కార్మికునికి గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే మానకొండూర్ మండలం గట్టు దుద్దెనపల్లి గ్రామానికి చెందిన మంద నాగయ్య(60) గట్టు దుద్దెనపల్లి గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్మికునిగా పనిచేస్తున్నాడు.నాగయ్య ఇంటికి వచ్చి భోజనం చేసి మళ్లీ గ్రామపంచాయతీకి సైకిల్ మీద వెళుతుండగా కరీంనగర్ నుండి వరంగల్ వైపు వెళ్తున్న కారు వెనుక నుండి బలంగా ఢీకొంది.ఈ ఘటనలో నాగయ్య వెన్నెముకకు తీవ్రగాయమై రోడ్డు మీద పడ్డాడు.అది చూసిన స్థానికులు 108 కి ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి,పైలట్ ఖలీల్ ఉల్లా సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని క్షతగాత్రున్ని అంబులెన్స్ లోనికి తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ కు తరలించారు.

## జాగృతి చైర్మన్ కవితను కలిసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్



**గజ్వేల్ ఫిబ్రవరి 28 మన వార్త ప్రతినిధి** లిక్కర్ కుంభకోణం నుండి నిర్దోషిగా బయట పడిన జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవితను శనివారం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి హర్షం వ్యక్తం చేశారు. అక్రమ కేసుతో అనగదొక్కాలని ప్రయత్నించినప్పటికీ చివరకు న్యాయమే గెలిచిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై ప్రజలను చైతన్యం చేయడంతో పాటు అహంకార ధోరణితో వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ, అక్రమంగా సిబిఐచే కేసు నమోదు చేయించిన కేంద్రంలోని బిజెపి సర్కార్ కు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. అంతేకాకుండా రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి బలోపేతం కావాలని, బీసీలకు వివిధ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ సాధన లక్ష్యంగా జాగృతి శ్రేణులు కృత నిశ్చయంతో పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.

## ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకులతో సమావేశం



**శంకరపట్నం:ఫిబ్రవరి28(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం కేశవపట్నం రైతు వేదికలో మండలంలోని సొసైటీ,ఆగ్రోస్,ప్రైవేట్ ఫెర్టిలైజర్ డీలర్ లకు ఫెర్టిలైజర్ బుకింగ్ ఆప్ పై మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు.యూరియాను బుకింగ్ ఆప్ ద్వారా మాత్రమే అమ్మాలని,యూరియా వచ్చిన రోజు ఉదయం 9గంటలకు లేదా మధ్యాహ్నం 12 గంటలకు లేదా సాయంత్రం 4 గంటలకు మాత్రమే ఆన్లైన్ లో బుకింగ్ కోసం పొందు పరచాలని ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకులను ఆదేశించారు.దీనివల్ల రైతులు యూరియా కోసం రోజంతా ఫోన్ లు చూసుకుంటూ గందరగోళ పడకుండా,పై సమయంలో మాత్రమే చెక్ చేసుకొని యూరియా బుక్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.ఈ సమావేశంలో ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకులు,ఏఈఓ రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలకు బెంచీలు అందజేత



**గజ్వేల్ ఫిబ్రవరి 28 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలకు శనివారం మోడీ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాదాపు 120 బెంచీలు అందజేశారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి మాట్లాడుతూ, బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినుల అడ్మిషన్ల సంఖ్య పెరగడంతో మోడీ బిల్డర్స్ జీఎం రజని దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లడంతో వారు సానుకూలంగా స్పందించి కళాశాలకు 120 బెంచీలను అందజేసి భవిష్యత్తులో మరిన్ని సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని తెలిపారని వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగిందని అన్నారు, అలాగే డి ఐ ఈ ఓ రవీందర్ రెడ్డి సిద్దిపేట మరియు కళాశాల ప్రిన్సిపల్ సిబ్బంది విద్యార్థినిలు మోడీ బిల్డర్స్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## సి.వి.రామన్ స్ఫూర్తితో విజ్ఞానశాస్త్ర పురోగతికి కృషి చేయాలి




**–సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపల్ ఆర్. నరసయ్య...**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 28**శాస్త్రీయ ఆలోచనలే సమాజ పురోగతికి పునాది యని, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని,సర్ సి.వి.రామన్ స్ఫూర్తితో విజ్ఞానశాస్త్ర పురోగతికి కృషి చేయాలని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పాఠశాలలో భారతీయ తొలి నోబెల్ బహుమతి గ్రహీత, భారతరత్న సర్.సి.వి. రామన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య ఉపాధ్యాయులతో కలిసి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించడమైనది. తదనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచ పటంలో నిలిచేలా చేసిన మహానుభావుడు సర్ సి.వి. రామన్ అని కొనియాడారు. పరిమిత వనరులు, సాధారణ కుటుంబ నేపథ్యం ఐనప్పటికీ అచంచలమైన జిజ్ఞాస, కృషి, పరిశోధనా తపనతో 'రామన్ ఎఫెక్ట్' ఆవిష్కరించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారని తెలిపారు. 1930లో నోబెల్ బహుమతి అందుకుని భారత శాస్త్ర ప్రతిభను ప్రపంచానికి చాటారన్నారు.ఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో వేగవంతమైన మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో విద్యార్థులు సృజనాత్మక ఆలోచన, ప్రయోగాత్మక అభ్యాసం, విశ్లేషణాత్మక దృష్టి అలవరచుకోవాలని సూచించారు. శాస్త్రీయ దృక్పథం పెరిగినప్పుడే సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించన సైన్స్ ప్రదర్శనలు, ప్రాజెక్టు ఎగ్జిబిషన్, పోస్టర్ తయారీ,క్విజ్, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేయబడినవి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి...

### నాచగిరి ఆహ్వాన పత్రిక అందజేత

**గజ్వేల్ ఫిబ్రవరి 28 మన వార్త ప్రతినిధి** తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొశీదుతున్న నాచగిరి శ్రీలక్ష్మి నృసింహ క్షేత్ర



నవాహ్నిక బ్రహ్మోత్సవాలు మార్చి 8వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరగనుండగా, శనివారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డికి ఆలయ కమిటీ ఆహ్వాన పత్రిక అందజేసింది. పాలక మండలి అధ్యక్షులు రవీందర్ గుప్త, ఆలయ కార్య నిర్వహణ అధికారి రంగాచారి, వేద పండితులు కృష్ణమాచారి, జగన్నాథచార్యులు, గోపాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక, స్వామివారి ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో ఆయనను సత్కరించారు. అలాగే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తదితరులకు కూడా నాచగిరి ఆహ్వాన పత్రిక అందజేయగా, ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు నాగరాజు గుప్త, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్



**పెబ్బేరు.ఫిబ్రవరి 28 (మన వార్త ప్రతినిధి)**పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్లో శుక్రవారం నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను పరిశీలించి చిన్నారులను అభినందించారు.చైర్మన్ మాట్లాడుతూ, విద్యార్థులు సైన్స్‌కు అనుగుణంగా కొత్త ఆవిష్కరణలు, వినూత్న ఆహార పదార్థాలపై పరిశోధనలు చేస్తూ భవిష్యత్ అభివృద్ధికి ముందడుగు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శివసాయి.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్ గౌడ్.ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## పీఎం జడ్పీహెచ్ఎస్ మడుపల్లి నందు జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**మధిర ఫిబ్రవరి 28 ( మన వార్త)**భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన భారత భౌతిక రసాయన శాస్త్రవేత్త సర్ చంద్రశేఖర్ వెంకట రామన్ (SIR CV RAMAN) భౌతిక శాస్త్రంలో కాంతి మీద అనేక పరిశోధనలు చేసి రామన్ ఎఫెక్ట్ ను కనిపెట్టినందున 1930 ఫిబ్రవరి 28 తేదీన ప్రఖ్యాత నోబెల్ బహుమతి పొందిన సందర్భంగా భారతదేశ వ్యాప్తంగా జాతీయ సైన్స్ దినోత్సవశీ జరుపుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా పీఎం జడ్పీహెచ్ఎస్ మడుపల్లి నందు సైన్స్ దినోత్సవం లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు మాట్లాడుతూ సివి రామన్ గొప్ప శాస్త్రవేత్త అని ఆయన పరిశోధనల వలన భారతదేశం గర్వించ దగ్గ స్థాయిలో అభివృద్ధి చెందింది అని పేర్కొన్నారు అనంతరం విద్యార్థులకు సైన్సు లో క్విజ్ కాంపిటీషన్ నిర్వహించి మొదటి,ద్వితీయ బహుమతుల సాధించిన విద్యార్థులకుప్రధానోపాధ్యాయులు బహుమతులు అందించి,అభినందించినారు ఈ కార్యక్రమంలో ఏపీసీ చైర్మన్ వేమిరెడ్డి నాగలక్ష్మి, విద్యార్థులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28** జిల్లా కేంద్రంలోని పోచంపల్లి మండలం జలాల్ పుర్ లో గల కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కళాశాలలో డార్మెటరీ , స్టోర్ రూమ్ , కిచెన్ , తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా..అని బాలికలను అడిగి తెలుసు కున్నారు. వంటకు అవసరమైన సరుకులు , సామాగ్రిని పరిశీలించారు. 9వ తరగతి , 11వ తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. బాలికలను ఆప్యాయంగా పలకరిస్తూ , ఇష్టపడి చదువుకోవాలని, విద్యార్థుల యొక్క లక్ష్యాన్ని చేరుకోవాలని స్ఫూర్తిని పెంపొందింప జేశారు. కళాశాల పరిసరాలను పరిశీలించి అట్టి స్థలాని శుభ్రపరచి విద్యార్థులు ఆటలు ఆడుకునేందుకు ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఇందిరా , పోచంపల్లి ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి , సంబంధిత అధికారులు ఉన్నారు.

## వాణినికేతన్ హైస్కూల్ లో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు..



**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 28 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినికేతన్ హై స్కూల్ లో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు తయారుచేసి తీసుకుని వచ్చిన సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సివి రామన్ గారు కాంతి కిరణాలపై పరిశోధన చేసి భారతదేశానికి మొదటి నోబెల్ ప్రైజ్ సాధించిన రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజు ఫిబ్రవరి 28 అని ఈరోజును జాతీయ సైన్స్ దినోత్సవముగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. సైన్స్ లేని ప్రపంచాన్ని మనం ఊహించలేమన్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు బంగారుమయం అవుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి. ఉపాధ్యాయులు శ్రీనివాస్ రాజు, [illegible] తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా ముస్కాన్‌పేటలో లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం



**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 28 (మన వార్తా ప్రతినిధి);**ఇల్లంతకుంట,మండలంలోని ముస్కాన్‌పేట గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరుగుతున్నాయి. శనివారం నిర్వహించిన స్వామివారి కళ్యాణ మహోత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవాలయ స్థాపన,నిర్మాణ విశేషాలు,చరిత్ర అంశాలతో రూపొందించిన గుడి చరిత్ర గ్రంథాన్ని ఆవిష్కరించారు. సర్పంచ్ భాస్కర్ రెడ్డి గ్రంథాన్ని విడుదల చేయగా,తొలి ప్రతిని పున్నం దేవవ్వ□రాజేశం దంపతులు స్వీకరించారు. వారు ఆలయానికి రూ. 10,016లను విరాళంగా అందజేశారు. కళ్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ బద్దం హనుమంత రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు,పురోహితులు లక్ష్మీనరసింహ స్వామిదాస్ ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ బి.సి వెల్ఫర్ విద్యార్థులకు ప్రేరణ సదస్సు...

**-విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి...**

**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28** పదవి తరగతి విద్యార్థులు కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శని వారం రోజు రాయగిరి లోని లింగబసవ గార్డెన్స్ లో ఎస్సీ , ఎస్టీ , బి.సి వెల్ఫర్ విద్యార్థి , విద్యార్థులకు ప్రేరణ సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థిని , విద్యార్థులు క్రమ శిక్షణ , నిరంతరం కష్టపడి చదువుతూ పదవ తరగతి పరీక్షలో మంచి ఉత్తీర్ణత మార్కులు సాధించాలి అన్నారు. పరీక్షల సమయంలో ఒక పరీక్షకు మరో పరీక్షకు మధ్య లభించే విరామ సమయాన్ని విద్యార్థుల అభ్యాసానికి ఉపయోగించుకోవాలని సూచించారు. వెనుకబడిన సబ్జెక్టుల పై ఒకటికి రెండు సార్లు చదివి నివృత్తి చేసు కోవాలన్నారు. తదుపరి పరీక్షకు సంబంధించిన ముఖ్య అంశాల పునశ్చరణ నిర్వహించాలని సందేహాలను నివృత్తి చేయాలన్నారు. విద్యార్థుల్లో పరీక్ష భయం లేకుండా అవగాహన కల్పించాలన్నారు. నూరు శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు , ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి షెడ్యూల్ కులాల వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాహితి , విద్య శాఖ అధికారి సత్యనారాయణ , ఏ బి సి డి ఓ , ఏ ఎస్ డబ్ల్యూ ఓ , ఎస్సీ , ఎస్టీ , బిసి వసతి గృహ సంక్షేమ అధికారులు అధ్యాపకులు పాల్గొనారు.



## అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం



**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 28, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీపెరుమాళ్,ఆదేశానుసారం సిద్దిపేట పట్టణంలోని మాడ్యులస్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు సిద్దిపేట ట్రాఫిక్ విభాగము ఏసిపి సుమన్ కుమార్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు భద్రత గురించి ముఖ్యంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ విజయ భాస్కర్ , పాఠశాల సిబ్బంది ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మందపల్లిలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం: ప్రజలందరికీ సమాన హక్కులు ఉండాలి




**సిద్దిపేట జిల్లా,ఫిబ్రవరి 28, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మందపల్లి ప్రజలందరూ రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో అస్పృశ్యత నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిద్దిపేట ఇన్‌స్పెక్టర్లు పిలుపునిచ్చారు. శనివారం సిద్దిపేట జిల్లా పరిధిలోని మందపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్దిపేట టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ హాజరై మాట్లాడారు. గ్రామంలో కుల వివక్షకు తావు లేకుండా, అందరూ సోదరభావంతో మెలగాలని సూచించారు. చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండటం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న వి.కరుణాకర్, జీపీఓ మందపల్లిభవానీ,పంచాయతీ కార్యదర్శి బర్రె కిష్టయ్య,ఉప సర్పంచ్ గ్రామ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ పత్తి నర్సింలు...



**-దామరకుంట లో కొనసాగుతుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం....**

**సిద్దిపేట జిల్లా,ఫిబ్రవరి 28, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం దామరకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలుకొనసాగుతున్నాయి శనివారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు బక్కల చిన్న లక్ష్మి ఇళ్లు నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ పత్తి నర్సింలు, ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని,కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని,నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో సాకారం అవుతుందని గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొనసాగుతుందని,నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని,గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తామని ఆదర్శగ్రామంగాతీర్చిదిద్దడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు.

## బుల్డోజర్ యాక్షన్ మచ్చ బొల్లారం మార్కెట్




**-ఫుట్‌పాత్‌లపై అక్రమ కట్టడాల తొలగింపు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 28 మన వార్త:**అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం మార్కెట్ రోడ్డులో ఫుట్‌పాత్‌ను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను శనివారం తొలగించారు పాదచారులాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందన్న ఫిర్యాదుల నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందంతో కలిసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఫుట్‌పాత్‌పై ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్లు, నిర్మాణాలు మరియు వ్యాపార స్టాళ్లను తొలగిస్తూ రహదారిని స్వేచ్ఛగా వినియోగించేలా చర్యలు చేపట్టారు. అధికారుల ప్రకారం, పాదచారుల భద్రత దృష్ట్యా మరియు ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ముందస్తు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో చట్టపరమైన చర్యలకు దిగినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ డీసీపీ లక్ష్మి, ఏసీపీ శంకర్ రాజు,తిరుమలగిరి సీఐ సర్దార్ నాయక్, అల్వాల్ సీఐ ప్రశాంత్, పోలీస్ సిబ్బంది మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బంది అప్సర్ బాబా, పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపును స్వాగతిస్తూ, ఇటువంటి చర్యలు నిరంతరం కొనసాగించాలని కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో కూడా ఆక్రమణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

## ఘనంగా పదవ తరగతి ఫేర్వెల్ డే



**మధిర ఫిబ్రవరి 28( మన వార్త)**ఈరోజు జిల్లా పరిషత్ హరిజనవాడ హై స్కూల్ మధిర నందు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధిర ప్రథమ పౌరురాలు మరియు మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామనాథం దంపతులు, పదకొండవ వార్డు కార్పొరేటర్ గద్దల మాధురి, 12వ వార్డు కార్పొరేటర్ మోదుగు నాగలక్ష్మి,మరియు మధిర మండల ఎంఈఓ ప్రభాకర్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కృష్ణవేణి అతిథులుగా హాజరైనారు. చైర్మన్ సామినేని సుజాత మాట్లాడుతూ హరిజనవాడ పాఠశాల విద్యార్థులు అందరూ ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు సామినేని రామనాథం మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు అందరూ పరీక్షలు మంచిగా రాయాలని మంచి మార్కులు సాధించాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు, అదేవిధంగా పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు బహుమతిగా అందజేసినారు. కార్పొరేటర్లు గద్దల మాధురి మరియు మోదుగు నాగలక్ష్మి మాట్లాడుతూ తాము ఇదే పాఠశాలలో చదువుకున్నామని ఈ పాఠశాలకు కౌన్సిలర్ గా రావడం చాలా ఆనందంగా ఉందని, ఆనందాన్ని వ్యక్తపరిచారు అలానే విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. ఎంఈఓ ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ పరీక్షలు ఉన్నతంగా రాసి మంచిగా స్థిరపడాలని ఆకాంక్షించారు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కృష్ణవేణి పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసినారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం సామినేని సుజాత రామనాథం దంపతులను ఘనంగా సత్కరించిన అదేవిధంగా కార్పొరేటర్లను ఎంఈఓ ని మరియు అమ్మ ఆ దర్శ పాఠశాలకు కమిటీ చైర్మన్ కృష్ణవేణి ని ఘనంగా సత్కరించడం జరిగినది. పాఠశాల 8వ తరగతి విద్యార్థి శామ్యూల్ పీటర్ ఎన్ ఎం ఎం ఎస్ పరీక్షలో జిల్లా సాయి ఎస్సీ కేటగిరి లో ప్రథమ ర్యాంక్ సాధించి స్కాలర్షిప్ కు అర్హత సాధించినందుకు పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు భట్టాచారి వెయ్యి 1016 రూపాయలను మరియు గణిత ఉపాధ్యాయిని జ్యోతి మేడం 500 రూపాయలను సదర విద్యార్థికి చైర్మన్ చేతుల మీదగా అందజేయడం జరిగినది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అతిథులు విద్యార్థిని విద్యార్థులు అందరూ రుచికరమైన విందును ఆస్వాదించినారు అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించినారు ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం విజయశ్రీ అధ్యక్షత వహించినారు కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సీజ్ చేసిన ఇసుకను వేలం వేసిన రెవెన్యూ అధికారులు....



**రామాయంపేట ఫిబ్రవరి 28 ( మన వార్త ప్రతినిధి )** రామయంపేట మండలం ఝాన్సీ లింగాపూర్ గ్రామ శివారులో అక్రమంగా నిలవంచిన ఇసుకను డిసెంబర్ 30వ తేదీ తహశీల్దార్ రజనీకుమారి రామాయంపేట తహసిల్దార్ కార్యాలయానికి తరలించారు, తరలించిన ఇసుకను నేడు వేలంపాట వేయడంతో వేలంపటలో ఆరుగురు పాల్గొని నలభై మూడువేల రూపాయలకు రామాయంపేట పట్టణం చెందిన మల్లారెడ్డి స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంగా తహసిల్దార్ రజనీకుమారి మాట్లాడుతూ అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక డంపును సీ చేసి నేడు వేలం వేయడం జరిగిందని వేలంపాటలో 43 వేల రూపాయలకు రామ్మాయంపేట పట్టణం చెందిన వ్యక్తి స్వాధీనం చేసుకోవడం జరిగిందని వాల్టా చట్టానికి విరుద్ధంగా ఇసుక మట్టి తరలిస్తే వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని తరలిస్తున్నటి వాహనాలపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రజనికుమారి డిప్యూటీ తహసీల్దార్ నవీన్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు గోపి, గౌస్ మోహియుద్దీన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు...



**రామాయంపేట ఫిబ్రవరి 28 ( మన వార్త ప్రతినిధి)**జాతీయ సైన్స్ డే ను పురస్కరించుకొని రామాయంపేట మంజీరా విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నోబెల్ బహుమతి అందుకున్న సర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుక్కున్న రోజు సందర్భంగా సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుంది మండల విద్యాదికారి శ్రీనివాస్, మండల రెవెన్యూ తహసిల్దార్ రజిని కుమారి డాక్టర్ తిరుపతి, ముఖ్య అతిథులుగా హాజరై సైన్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. పాఠశాల కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వచ్చిన అతిథులను శాలువా మెమెంటోల తో ఘనంగా సన్మానించారు, మాట్లాడుతూ నేటి బాలలలో ఎంతో విజ్ఞానం దాగి ఉందని వీరే రేపు కాబోయే శాస్త్రవేత్తలని ఇప్పుడు ప్రతిదీ ఇది ఎలా వచ్చింది? ఏ విధంగా పనిచేస్తుంది అనేటువంటి ఆలోచనలతో ఉన్న వారు రేపు కాబోయే శాస్త్రవేత్తలు అని తరగతి గది పుస్తకాలలో చదువుకున్నటువంటి విషయాలను నిత్య జీవితంలో ఏ విధంగా ఉపయోగించాలో నేర్చుకుంటారు. అలానే సైంటిఫిక్ థింకింగ్ ఎలా చేయాలో ఉదాహరణ ల తో వివరించారు విద్యార్థిని విద్యార్థులు 300కు పైగా సైన్స్ ఎగ్జిబిట్లను లను ప్రదర్శించారు. ఇందులో భాగంగాూూ× డాక్టర్ ఏ విధంగా ఉపయోగపడుతుంది అంటే చెట్టుకి వచ్చే రోగాలను ముందుగానే గుర్తించడం చెట్టుకి ఎంత నీరు కావాలి? పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్ మాట్లాడుతూ సైన్స్ గురించి వివరించారు ఎప్పుడు ,ఎక్కడ ,ఎలా అనే ప్రశ్నలతో అనేక విషయాలు తెలుసుకోవచ్చని గాలి నీరు, నిప్పు ఇవి లేనిదే మానవ మనుగడ లేదని కాలుష్యం లేకుండా చూసుకోవాలని ప్లాస్టిక్ నివారించాలని చెప్పడం జరిగింది . కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి మాట్లాడుతూ మంజీరా పాఠశాలలో ప్రతి సంవత్సరము జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని విద్యార్థుల యొక్క ఆలోచనలు రేకెత్తించడం కోసం వారిలో ఎంతోమంది బాల శాస్త్రవేత్తలు ఉన్నారని వారే రేపటి తరాలలో ఎన్నో ఆవిష్కరణలు చేసి గొప్పగా అవుతారని ఆశిస్తున్నామన్నారు, విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రజనీకుమారి మండల విద్యాధికారి శ్రీనివాస్ తో పాటు పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ తిరుపతి, పాఠశాల కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి, వాసవి, ప్రిన్సిపల్ సురేష్ కుమార్, పాఠశాల సిబ్బంది మౌనిక మీనా, సౌమ్య, సుధాకర్, శ్రీశైలం, సాగరిక, రమ్య, శ్రీనిత, అనీల్, తదితరులు పాల్గొన్నారు.

## యాదమ్మ నగర్ బస్తీలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి హామీ

**–ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు హెచ్ఎండబ్ల్యూ.జీఎం సునీల్ పరిశీలన...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 28 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ వెంకటాపురం డివిజన్ స్థానికుల దీర్ఘకాలిక డిమాండ్ గా ఉన్న యాదమ్మ నగర్ బస్తీ డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు(హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ) జీఎం సునీల్ ప్రాంతాన్ని సందర్శించి



పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. యాదమ్మ నగర్ బస్తీలో వర్షాకాలంలో కాలువలు మురికినీటితో నిండిపోవడం, ఇళ్లలోకి నీరు చేరడం, దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు అధికారులకు వివరించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాంతాన్ని సమగ్రంగా పరిశీలించిన జీఎం సునీల్, డ్రైనేజ్ లైన్లను అప్గ్రేడ్ చేయడం, అవసరమైన చోట కొత్త లైన్లు వేయడం, బ్లాకేజీలను తొలగించడం వంటి చర్యలు త్వరలో చేపడతామని హామీ ఇచ్చారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా సాంకేతిక బృందంతో సమన్వయం చేసి ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలు పరిష్కరించడం తమ బాధ్యత అని అన్నారు. బస్తీ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, డ్రైనేజ్ సమస్య పూర్తిగా తొలగే వరకు నిరంతరం పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మొసిన్, విజయశేఖర్, వెంకట్ స్వామి,సుదాకర్, బాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు. వారు ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కోరారు. స్థానికులు అధికారుల స్పందనపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని కోరారు. డ్రైనేజ్ వ్యవస్థ బలోపేతం అయితే ఆరోగ్య సమస్యలు తగ్గి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బాష్యం హైస్కూల్లో వార్షిక "సైన్స్ స్పెక్ట్రమ్" వేడుకలు ఘనంగా

**–ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి హాజరు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 28 మన వార్త :** అల్వాల్ బాష్యం హై స్కూల్లో నిర్వహించిన వార్షిక



"సైన్స్ స్పెక్ట్రమ్" కార్యక్రమం విద్యార్థుల సృజనాత్మకతతో కళ్ళు కట్టింది. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సిద్ధం చేసిన వినూత్న శాస్త్రీయ నమూనాలు, ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక శక్తి వనరులు, స్మార్ట్ సిటీ మోడల్స్, రోబోటిక్స్, ఆరోగ్య సాంకేతికత వంటి విభిన్న అంశాలపై రూపొందించిన నమూనాలు వారి విశ్లేషణాత్మక దృక్పథం, పరిశోధనా సామర్థ్యం, అంకితభావాన్ని ప్రతిబింబించాయి. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన శాంతి శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులు శాస్త్రం మరియు సాంకేతికతపై చూపుతున్న ఆసక్తిని అభినందించారు. చిన్ననాటి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. సమాజ అభివృద్ధికి శాస్త్రసాంకేతిక రంగం కీలక పాత్ర పోషిస్తుందని ఆమె అన్నారు. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికగా నిలిచిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి శాస్త్రీయ ప్రదర్శనలు కొనసాగించాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.

## లక్ష్మీనరసింహుడికి అష్టోత్తర శతఘటాభిషేకం...



**–స్వామివారికి శృంగార డోలోత్సవం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28** తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా తేదీ 28 ఫిబ్రవరి 2026 శుక్రవారం ఉదయం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాధనల అనంతరము ఉదయము శ్రీ స్వామివారికి "అష్టోత్తర శత ఘటాభిషేకము" ను శ్రీ పాంచ రాత్రాగమ శాస్త్రాను సారముగా ఆలయ ప్రధాన అర్చకులు , ఉప ప్రధానార్చకులు , యజ్ఞా చార్యులు , వేద పండితులు , అర్చక బృందం , పారాయ ణీకులు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో శ్రీ ఎమ్. హనుమంతరావు డైరెక్టరు , దేవాదాయ ధర్మాదాయ శాఖ , కార్యనిర్వహణాధికారి జె. భవాని శంకర్ , ఆలయ అను వంశిక ధర్మకర్త బి. నరసింహ మూర్తి , ఉప కార్య నిర్వహణాధికారి , సహాయ కార్య నిర్వహణాధికారులు , పర్యవేక్షకులు , ఉద్యోగ సిబ్బంది , భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొన్నారు. డోలము అనగా ఊయల అని అర్థము. శ్రీ స్వామివారికి అమ్మవారికి వివిధ నామ సంకీర్తనలతో శృంగార డోలోత్సవ వేడుక నిర్వహించుట ఎంతో విశేషమై ఉన్నది. మంచస్థం మధు సూదనం అనే శ్రుతి వాక్యము. డోలారూహులైన స్వామివారిని అమ్మవారిని దర్శించిన భగవత్ అను గ్రహముచే మనోరథములు నెరవేరునని పురాణాలలో తెలియ బడుచున్నది. "శృంగారసుందరకిరీటలసద్వరాంగ" అని ఆదిశంకరులు శ్రీ స్వామివారిని స్తుతించుట ఈ శృంగార డోలోత్సవము లోని అంతరార్థము. సాయంకాలం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాధనలు అనంతరము రాత్రి శ్రీ స్వామివారికి శృంగార డోలోత్సవమున ఆలయ ప్రధాన అర్చకులు , ఉప ప్రధాన అర్చకులు , యజ్ఞా చార్యులు , వేదపండితులు , పారాయణికులు , అర్చక బృందం , అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. అనంతరం పండిత సన్మానము , ఉత్సవ పరిసమాప్తి గావింపబడును. ఈ వేడుకలో ఆలయ అధికారులు ఉద్యోగ సిబ్బంది భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించు కోనున్నారు.

## మీరుదొడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు



**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 28, మన వార్త ప్రతినిధి** మీరుదొడ్డి మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ ఉదయం 10 గంటల 15 నిమిషాలు అయినను మెడికల్ ఆఫీసర్ సమీన సుల్తానా, ల్యాబ్ టెక్నిషియన్స్ రవీందర్, పిహెచ్సికి రాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీల్డ్ విసిట్ వెళ్ళిన తప్పనిసరిగా ఏ గ్రామానికి వెళ్తున్నారో ఆసుపత్రిలో సమాచారం అందించాలని తెలిపారు. గైర్హాజరు ఆయన వాళ్ల పై యాక్షన్ తీసుకోవాలని డిఎంఅండ్ హెచ్ ఓ ను ఫోన్ ద్వారాఆదేశించారు. సకాలంలో ఆసుపత్రికి విచ్చేసి మీ యొక్క విధులుసక్రమంగా నిర్వహించాలని రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని నిర్లక్ష్య వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జ్వరంతో ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని రోగికి సూచించారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలన...



**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 28, మన వార్త ప్రతినిధి** మిరుదొడ్డి మండలకేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటర్మీడియట్ –2026 బోర్డుమార్గదర్శకాల ప్రకారంఅత్యంతపారదర్శకంగా విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్ష రాసేలావిధులునిర్వహించాలని చీఫ్ సూపరిండెంట్ ను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా చూసుకోవాలి. విజిటర్ రిజిస్టర్ సంతకం చేసి మిగతా పరీక్షలు సైతం సజావుగా జరపాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోకి పోన్ అనుమతి లేదని పూర్తి చెక్ చేశాకేలోపలికిఅనుతించాలనిసెంటర్ చుట్టు 144 సెక్షన్ అమలుతో పాటు గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

## పంచాయితీ కార్యదర్శి ఎండి జాఫర్ చాంద్ సుల్తానా పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తున్న మండల ఎంపీడీవో సత్తయ్య



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి :28(మన వార్తా ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి ఎం డి జాఫర్ సుల్తానా గత 31 సంవత్సరాల నుంచి గ్రామపంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న ఎండి జాఫర్ చాంద్ సుల్తానా పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య,ఎంపీ ఓ రాజు, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ చైర్మన్ సాబేర గౌస్ బాయ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి టీఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్చార్జ్ తోట ఆగన్న నమ్మిరావుపేట సర్పంచ్ మల్లు గారి నర్సాగౌడ్ పదవి విరమణ పొందుతున్న ఎండి జాఫర్ 31 సంవత్సరం నుండి ప్రజలకు ఎంతో సేవలందిస్తూ ఈరోజు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఎండి జాఫర్కు శాలువా కప్పి పుష్పగుచ్ఛమిచ్చి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు అదే విధంగా తోటి కార్యదర్శులు అతనితో పనిచేస్తూ మాకువీరు ఎంతో చురుగ్గా మాతోపాటు పనిచేసే ఇప్పుడు రిటైర్మెంట్ అవుతున్న సందర్భంగా మనసులో ఎంత బాధ ఉన్నా గాని అతనితో పాటు పనిచేసి మా అనుభవాన్ని మేము పెంచుకున్నామని అతని చేసిన సేవలను కొని ఆడారు, ఎండి జాఫర్ చాంద్ సుల్తానా నిండు నూరేళ్లు పిల్లాపాపలతో ఆనందాలతో ఆరోగ్యాలతో బాగుండాలని ఇలా అన్నారు ఇట్టి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న తోటి ఉద్యోగస్తులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు మరియు నేను 31 విధులు పూర్తి చేసుకుని వెళుతున్న సందర్భంగా నాకు సన్మానం చేసినందుకు ఎంపీడీవో సత్తయ్య కు ఎంపీ ఓ రాజుకు మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మరియు నారాయణపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ దొమ్మరి నరసయ్యకు టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట అన్నకు నాతోటి ఉద్యోగులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని ఇలా అన్నారు,

## రక్షిత్ హాస్పిటల్ లో ప్రజాపక్షం రిపోర్టర్ ఆలుగొండ రమేష్ కూతురిని పరామర్శ బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న



**వెంకటాపూర్ రామప్ప ఫిబ్రవరి 28 మన వార్త ప్రతినిధి** హనుమకొండలోని రక్షిత్ హాస్పటల్లో ప్రజాపక్షం ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆలుగొండ రమేష్ చిన్న కూతురు జోష్నా అనారోగ్యంతో రక్షిత్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న భూక్య జంపన్న హాస్పటల్కి వెళ్లి జోష్నా ని పరామర్శించారు. డాక్టర్ తో మాట్లాడి జోష్నా ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. భూక్య జంపన్న మాట్లాడుతూ బీటెక్ థర్డ్ ఇయర్ సివిల్ ఇంజనీర్ చదువుతున్న జోష్నా మూడు సంవత్సరాలగా హాస్టల్ లో ఉంటూ కాకతీయ యూనివర్సిటీ కాలేజీలో చదువుతూ ఉంటుంది. ఆమె హాస్టల్లో ఉండటంవల్ల ఫుడ్ కడప వేడి గడ్డలు కావడం వల్ల ఇలా ఆపరేషన్ జరగడం బాధాకరమని ఆయన అన్నారు వెంటనే విద్యార్థిని కోల్కొని తిరిగి కాలేజీకి పోవాలని కోరుకున్నారు . అలాగే డాక్టర్ తో మాట్లాడి జోష్నాకి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## ఘనంగా రాంసాగర్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు



**రాయపోల్ ఫిబ్రవరి 28( మన వార్త):** జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని జెడ్పిహెచ్ఎస్ రామసాగర్ పాఠశాలలో సివి రామన్ చిత్రపటాన్ని మెంతులతో వేశారు. వైజ్ఞానిక ప్రదర్శనలు,సైన్స్ గార్డెన్ వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలు రాంసాగర్ పాఠశాలలో శనివారం ఘనంగాజాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని జెడ్పిహెచ్ఎస్ రామసాగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రాజ్ కుమార్ మరియు నరేందర్ రెడ్డి , మంజుల మేడం వారి యొక్క సందేశం ఇస్తూ భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు. జాతీయ సైన్స్ దినోత్సవం లో ఉపాధ్యాయ బృందం యాదయ్య , నవీన్ కుమార్, మహేష్, శ్యామ్ సుందర్ , సుజాత, అనిఫ్, ఉమా, సి ఆర్ పి స్వామి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తిరుగుతూ జాజిరి ఆట ఆడుతున్న చిన్నారులు



**కొడిమ్యాల, ఫిబ్రవరి 28,మన వార్త** కొడిమ్యాల మండలం కొండాపూర్, బొల్లెం చేరువు గ్రామం లో శనివారం పిల్లలు ఇంటింటికి తిరుగుతూ, జాజిరి ఆటలు ఆడారు. పల్లెటూరులో ఏ పండగ అయినా సరే పిల్లల నుంచి పెద్దల వరకు సందడి చేస్తుంటారు. ఈ సందర్భంగా కొండాపూర్ సర్పంచ్ సామంతుల గంగవ్వ –అంజయ్య మాట్లాడుతూ,రానున్న హోలీ వేడుకల్లో భాగంగా చిన్నారులు జాజిరి పాటలు పాడుతూ వీధి వీధి తిరుగుతూ సందడి చేస్తున్నారు .ప్రతి సంవత్సరం హోలీ కి ముందు తొమ్మిది రోజుల పాటు గ్రామాల్లో జాజిరి ఆడటం తరతరాలుగా వస్తున్న సంప్రదాయం. చిన్నారులు, యువకులు చిన్నచిన్న కర్రలు పట్టుకొని కోలాటం ఆడుతూ, పాటలు పాడుతూ వీధుల్లో ఉత్సాహం నింపుతారు. ఇంటింటికీ తిరుగుతూ కాముని ఆటలు ఆడుతరాని తెలిపారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు...



**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 28, మన వార్త ప్రతినిధి** జాతీయ సైన్స్ దినోత్సవ పురస్కరించుకొని నేడు మర్కుక్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంట యందు సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల నమూనాలను, కృత్యాలను పోస్టర్స్ సైన్స్ రంగవల్లి కార్యక్రమంలో విద్యార్థులుచాలాఉత్సాహంగా పాల్గొంటూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవడం కోసం విద్యార్థులు స్కిట్లు కూడా ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన భూమికగా జన్య ఫౌండేషన్స్ టీం నుండి మిలాన్ నిహలాని చిరంజీవి,ఆధ్వర్యంలో విద్యార్థులకు మెడల్స్ ను స్నాక్స్ ను అందించారు. అదేవిధంగా సైన్స్ ల్యాబ్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తారని చేస్తామని హామీ ఇవ్వడం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి ఏ. వెంకట రాములు విద్యార్థులు చిన్ననాటి నుండే శాస్త్రీయ దృక్పథం అలవంచుకొని బావి జీవితంలో శాస్త్రవేత్తలుగా కావాలని అందుకు ఈ పాఠశాలలో అద్భుతంగా ఉన్న సైన్స్ వనరులను ఉపయోగించుకోవాలని సూచించారు, విజేతలైన విద్యార్థులకు జెన్యా ఫౌండేషన్ అందించిన మెడల్స్ ను విద్యార్థులకు అందిస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. జి వై ఎస్ స్వామినాథన్,జాతీయ సైన్స్ పోటీల్లో దామరకుంట విద్యార్థుల అద్భుత విజయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోనీ గేటా యంగ్ సైంటిస్ట్ స్వామినాథన్ సంస్థ వివిధ సైన్స్ పోటీలను జాతీయస్థాయిలో ఆన్లైన్లో నిర్వహించడం జరిగింది ఈ పోటీలో 17 రాష్ట్రాల విద్యార్థులు వర్చువల్ గా యొక్క ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది. పోటీల్లో సైన్స్ స్కిట్స్ , స్టూడెంట్ ఇన్నోవేషన్ పోస్టర్ మేకింగ్ పోటీలను నిర్వహించారు దామరకుంటకు చెందిన ఇద్దరు విద్యార్థులు బోయిని సింధుజ (10వ) సాయోజి కీర్తన(8వ తరగతి ) విద్యార్థులు స్టూడెంట్ ఇన్నోవేషన్ విభాగంలో, ద్వితీయ బహుమతి మరియు కన్సోలేషన్ లో ద్వితీయ బహుమతిని ప్రైజ్ మనీ మరియు మెమోంటస్ గెలుపొందడం జరిగింది . ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి అయిన వెంకట రాములు, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బాల్ రెడ్డి సైన్స్ ఉపాధ్యాయులు వై చిన్న బ్రహ్మయ్య,, వై వి ఎన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం అమ్మ ఆదర్శ కమిటీ ప్రత్యేకంగా అభినందించడం జరిగిందిఇలాజాతీయస్థాయిలో మంచిగుర్తింపుపాఠశాలకు రావటంచాలాఅభినందనీయమని వ్యక్తం చేయడం జరిగింది.

## ఉద్యమకారుల ఆకాంక్షలను రేవంత్ రెడ్డి నెరవేర్చాలి...

**-ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన చేసిన ఉద్యమ కారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు...**
**-రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్...**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28** తెలంగాణ రాష్ట్రం తెచ్చు కుంది నీళ్లు , నిధులు , నియామకాలని అవి అన్ని గత ప్రభుత్వం తుంగలో తొక్కిందని , నేటి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పరి పాలనలో..ప్రజాపాలనలో ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చాలని "తెలంగాణ ఉద్యమకారుల సంఘం" రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ డిమాండ్ చేయడం జరిగింది. శనివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక అమర వీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో ఒక రోజు దీక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్థికంగా బలంగా యున్న రాష్ట్రమని ఉద్యమ కారులకు 250 చ.గజముల స్థలము , రూ. 30,000 పెన్షన్ , ఆరోగ్యరీత్యా హెల్త్ కార్డులు వెంటనే ఇచ్చి ఉద్యమకారులను ఆదు కోవాలని పూస శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మెరుగు మధు , ముష్కె జయపాల్ రెడ్డి , మంతపురం వినోద్ , సుర్వి శ్రీనివాస్ గౌడ్ , డి.ఎస్, మాణిక్యమ్మ , బేజాడి కుమార్ , కొడిమాల కృష్ణ , గొర్ల లక్ష్మణ్ , గోపరాజు గణేష్ , అవిశెట్టి పాండు , జేరి పోతుల బాలయ్య , పంజాల శ్రీనివాస్ గౌడ్ , లింగంపల్లి రవిందర్ , బొమ్మ రవిందర్ , ఉప్పల కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

## అంటరానితనాన్ని రూపుమాపాలి...

**-పౌర హక్కుల దినోత్సవం లో తహశీల్దార్ మాలతి....**

**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 28 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం సూరారం




గ్రామంలో స్థానిక సర్పంచ్ నాగరాజు ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి హాజరైన తహశీల్దార్ మాలతి ఎస్సై నారాయణ గౌడ్లు మాట్లాడుతూ కులమత బేధాలు లేకుండా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని చిన్నపాటి సమస్యలను పోలీస్ స్టేషన్ వరకు వెళ్లకుండా గ్రామస్థాయిలో పరిష్కరించుకోవాలని వారు సూచించారు సమాజం నుంచి అంటరానితనాన్ని పూర్తిగా తొలగించాలని వారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మాలతి స్థానిక సర్పంచ్ నాగరాజు ఎస్సై నారాయణ గౌడ్, ఉప సర్పంచ్ మల్లేష్, పంచాయతీ కార్యదర్శి నాంపల్లి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అంగన్వాడి టీచర్లు స్వప్న, అనిత, గ్రామ ప్రత్యేక అధికారి తులసీరామ్, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులుగా పురం ఆంజనేయులు ఏకగ్రీవ ఎన్నిక



**గజ్వేల్ ఫిబ్రవరి 28 మన వార్త ప్రతినిధి** తెలంగాణ అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షునిగా పురం ఆంజనేయులు ముదిరాజ్ ఉపాధ్యక్షులు విజయ్ కాంత్ క్రాపెల్ , కరుణాకర్ రెడ్డి సింజెంట, కోశాధికారి బాకీ నర్సింహుల కిసాన్ క్రాప్ సైన్సెస్ లు ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పురం ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షునిగా నన్ను ఎన్నుకున్నందుకు యూనియన్ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతునాన్నని అన్నారు.సభ్యులకు ఏ విధమైన సమస్యలు ఉన్నా, వాటిని తీరుస్తానని అదే విధంగా సభ్యులకు ఎలాంటి ఆపద వచ్చిన వారికి వెనివెంటన ఉంటూ సభ్యుల సమక్షంలో ఆదుకోవడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరిశెట్టి నర్సెట్టి నర్సింలు, కొత్త గంగాధర్ రావు, కోశాధికారి బాకీ నర్సింహులు, ప్రచార కార్యదర్శి డప్పు ఎల్లం, సలహాదారు నుచ్చు సాయికుమార్, సభ్యులు బిక్షపతి, కుమార్, మంద బాల్ రాజ్, ఐరేణి కుమార్ గౌడ్, పురం కుమార్ స్వామి, మణిగల కృష్ణ, చెప్యాల కుమార్ లు పాల్గొన్నారు.

## విద్యా కమిషన్ సిఫార్సులు వెంటనే అమలు చేయాలి




**వేములవాడ ఫిబ్రవరి 28 (మన వార్త )**వేములవాడ పట్టణంలో ధర్మ టీచర్ యూనియన్ ఆధ్వర్యంలో ఇటీవల తెలంగాణ విద్యా కమిషన్ సమర్పించిన విద్యా విధాన పత్రం 2026 పై స్పందించడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మ టీచర్ యూనియన్ జిల్లా కన్వీర్ సంపతి రమేష్ మాట్లాడుతూ...నేడు ప్రభుత్వ పాఠశాలలో చదివించే విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు గౌరవప్రదమైన పాఠశాల విద్య కావాలని కోరుకుంటున్నారు. కానీ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేమి, ఉపాధ్యాయుల కొరత, ప్రభుత్వ విధానపరమైన చర్యలతో ప్రభుత్వ బడుల పరిస్థితులు అగమ్య గోచరంగా మారాయి. ఈ క్రమంలో పాఠశాల విద్యను బలోపేతం చేసే క్రమంలో విద్య కమిషన్ సిఫార్సులు ఆహ్వానించదగినవి. ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించే విధంగా ఉన్నాయి. వీటిని తక్షణమే అమలు చేయాలి. కాలయాపన చేస్తే పేద విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య చాలా తగ్గిపోయిందన్నారు. అనంతరం డిటియు జిల్లా కో కన్వీనర్ మల్యాల రామస్వామి మాట్లాడుతూ ... ఆ విద్యా కమిషన్ సిఫార్సులో ఉపాధ్యాయులకు సంబంధించిన సిఫార్సులు వారి మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయి. ఇది విద్యా వ్యవస్థ పై ప్రభావం చూపుతుంది. కావున ఎప్పటికప్పుడు ప్రత్యామ్నాయ శిక్షణ కార్యక్రమాలను రూపొందించి ఉపాధ్యాయుల సామర్థ్యాలను మెరుగుపరచాలి. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా చూడాలి. ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి తగ్గించాలి. అప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ టీచర్ యూనియన్ జిల్లా కన్వీనర్ సంపతి రమేష్, కో కన్వీనర్ రామస్వామి, గౌరవ సలహాదారు మారంపల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి కాలువల పునర్నిర్మాణాల పై సమీక్ష...

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యలయం నందు భువనగిరి నియోజక వర్గం వ్యాప్తంగా సాగు నీటి కాలువల పునర్నిర్మణాల పై సమీక్ష సమావేశాన్ని శనివారం రోజు నిర్వహించడం జరిగింది. ఈనాటి సమావేశంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భూనాది గాని కాలువ , ధర్మారెడ్డి పల్లి కాలువ , పిల్లయిపల్లి కాలువల పునర్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలనీ , అందుకు కావలిసిన భూసేకరణ పూర్తి చేయాలనీ , కాలువల వెంబడి ఉన్న విద్యుత్ స్థంబాల ట్రాన్స్ఫర్మర్ ల ను పక్కకు తోలగించడం వంటివి త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడానికి కృషి చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. భువనగిరి నియోజకవర్గంలో ఉన్న బోల్లేపల్లి , భీమలింగం , అలీ నగర్ కాలువల పునర్నిర్మాణాల కొరకు కావాలిసిన అంచనాలను తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించాలని , నీటి పారుదల మరియు రెవిన్యూ అధికారులకు సూచించారు.ఇట్టి కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఎస్ ఈ రవీందర్ , భువనగిరి ఆర్డిఓ కృష్ణ రెడ్డి , ఎస్ డి సి (భూసేకరణ) జగన్నాధ రావు , నీటి పారుదల శాఖ ఈ ఈలు శైలెందర్ , ఖుర్షిద్ , డిఈ , ఏఈ లు ఇతర అధికారులు పాల్గొన్నడం జరిగింది.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ లో నేషనల్ సైన్స్ డే వేడుకలు..



**జమ్మికుంట, ఫిబ్రవరి 28( మన వార్త ప్రతినిధి):** శ్రీ సరస్వతి శిశు మందిర్ లో నేషనల్ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.నేషనల్ సైన్స్ డే సందర్భంగా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో విద్యార్థులు వివిధ రకాలైన ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు.విద్యార్థులు చేసిన ప్రయోగాలు పలువురిని ఆకట్టుకున్నాయి.అలాగే విద్యార్థులు సైన్స్ యొక్క ఉపయోగాలు మరియు సీవి రామన్ గురించి ఉపన్యాసాలు ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలనే సంకల్పంతో సరస్వతీ శిశు మందిరాలు నిర్వహించబడుతున్నాయన్నారు.సరస్వతీ శిశు మందిర్ లో చదువుతోపాటు సంస్కారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. చిన్ననాటి నుండే విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి తద్వారా దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే మంచి సైంటిస్టులుగా ఎదగాలనే సంకల్పంతో ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలు పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తేళ్ల రాజమౌళి,ఆకుల రాజేందర్, దాసరి రవీందర్,పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, ఆచార్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కేశవపట్నం మోడల్ స్కూల్లో ఫేర్వెల్ డే వీడ్కోలు



**శంకరపట్నం;ఫిబ్రవరి28(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ 'ఫేర్వెల్ డే'ను ఘనంగా నిర్వహించారు.విద్యార్థుల భవిష్యత్తు విజయాలకు పునాది వేయాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఆత్మీయత,ఆనందం,ఆశయాలతో కళకళలాడింది.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్ర ప్రసాద్,ఉప సర్పంచ్ ఆకు బత్తిని విజయ్ కుమార్,మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.సభకు పాఠశాల ప్రిన్సిపల్ కే.ప్రభాకర్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,, పదవ తరగతి జీవన ప్రయాణంలో ఒక కీలక దశ అని,క్రమశిక్షణ,పట్టుదల,సమయపాలనతో ముందుకు సాగితే ఉన్నత లక్ష్యాలు సాధ్యమవుతాయని సూచించారు.మార్చిలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.మండలంలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తానని గ్రామ సర్పంచ్ హామీ ఇవ్వడం విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది.భోజన విరామం అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభను మరింత ఆకట్టుకున్నాయి.పాటలు, నృత్యాలు,నాటికలు, వినోదాత్మక ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి.విద్యార్థుల ప్రతిభ,సృజనాత్మకత స్పష్టంగా ప్రతిబింబించాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు,సతీష్,శివశంకర్, నాగమణి,ఫర్వీన్,యస్. రజిత,ఆర్.రజిత,వనజ,డా. మహేందర్,సంధ్యా,స్వప్న, రమణారెడ్డి,రజిని,జ్యోతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## స్పష్టమైన చూపు సురక్షిత డ్రైవింగ్‌కు కీలకం



**వేములవాడ ఫిబ్రవరి 28 (మన వార్త )** సిరిసిల్ల,వేములవాడ పోలీసుల ఆధ్వర్యంలో కాత్యాయని,ఎల్.వి ప్రసాద్ హాస్పిటల్స్ సిరిసిల్ల,లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ,మాతృ శ్రీ ,శ్రీ వర్ష కంటి హాస్పిటల్స్ వేములవాడ వారి సహకారంతో డ్రైవర్లకు ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రారంభించి,పరీక్షల అనంతరం అవసరమైన వారికి జిల్లా ఎస్పీ కంటి అద్దాలు అందజేశారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల,వేములవాడ పట్టణాల్లో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశామని,రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర కీలకమన్నారు.వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, ముఖ్యంగా ప్రజలను తరలించే ప్యాసింజర్ వాహనాలకు చెందిన డ్రైవర్లు తమ కంటి చూపుపై మరింత శ్రద్ధ వహించాలని, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు వాహనాల్లో ప్రయాణించే ప్రయాణికులను వారి గమ్య స్థాలను క్షేమంగా చేరవేయాల్సిన బాధ్యత డ్రైవర్లపై వుందన్నారు.ముఖ్యంగా కంటి చూపుతో బాధపడే వారు వాహనం నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అస్కారం అధికమని, రోడ్డు ప్రమాదాల నివారణకై డ్రైవర్లు సైతం నిరంతం కంటి పరీక్షలు నిర్వహించుకోవడం క్షేమకరమన్నారు. వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని,ద్విచక్ర వాహనం నడిపే సందర్భల్లో తప్పక హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్, ర్యాష్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈసందర్భంగా కాత్యాయని,ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్స్ సిరిసిల్ల వారికి ,లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ,మాతృ శ్రీ హాస్పిటల్, శ్రీ వర్ష కంటి హాస్పిటల్స్ వేములవాడ వారికి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, డిఎస్పీ నాగేంద్రచారి, ఇన్స్పెక్టర్ లు కృష్ణ,వీరప్రసాద్, ఎస్.ఐ లు,డాక్టర్ చికోటి సంతోష్, లయన్స్ క్లబ్ సిబ్బంది , డ్రైవర్లు పాల్గొన్నారు

## కల్వకుర్తి అభివృద్ధి లక్ష్యంగా మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ముందడుగు



**కల్వకుర్తి ఫిబ్రవరి 28 మన వార్త ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈ రోజు హైదరాబాద్ లో మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే ని మర్యాద పూర్వకంగా కలిశారు.కల్వకుర్తి పట్టణంలోని దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి, మౌలిక సదుపాయాల కల్పనలో కల్వకుర్తిని ఆదర్శంగా నిలపాలనే సంకల్పంతో ఆయన రాజకీయ మరియు ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారుఅభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టికల్వకుర్తి పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణ మరియు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పూర్తి కోసం ఆనంద్ కుమార్ ఇటీవలే కీలక నేతలను కలిసి వినతి పత్రాలు సమర్పించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో భేటీ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని భూ సమస్యలు మరియు కల్వకుర్తి పట్టణ అభివృద్ధికి అవసరమైన ప్రత్యేక నిధుల గురించి చర్చించారు.ఎంపీ డాక్టర్ మల్లు రవితో సంప్రదింపులు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి దృష్టికి స్థానిక సమస్యలను తీసుకెళ్లి, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా పట్టణానికి గరిష్ట ప్రయోజనం చేకూరేలా చొరవ చూపాలని కోరారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మార్గదర్శకత్వంలో వార్డుల వారీగా ఉన్న సమస్యలను గుర్తిస్తూ, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల నిర్మాణం మరియు తాగునీటి సౌకర్యాల మెరుగుదలకు కృషి చేస్తున్నారు.ప్రజల పక్షాన నిరంతర పోరాటంకేవలం అధికారులను కలవడమే కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల అవసరాలను తెలుసుకుంటూ ఆనంద్ కుమార్ నిరంతరం అందుబాటులో ఉంటున్నారు. నాయకత్వం అంటే కేవలం పదవి కాదని, ప్రజల కోసం చేసే సేవ అని ఆయన నిరూపిస్తున్నారు.కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధి చెందడమేనాప్రథమ ప్రాధాన్యతమంత్రి వర్యులు,ఎంపీ మరియు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో పట్టణ రూపురేఖలు మార్చడానికి నా వంతు కృషి చేస్తానుమున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్.పట్టణ అభివృద్ధి కోసం ఆయన పడుతున్న తపనను చూసి స్థానిక ప్రజలు మరియు మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో కల్వకుర్తి ఒక మోడల్ మున్సిపాలిటీగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి,కౌన్సిలర్ రామరాజు, మాజీ కౌన్సిలర్ లు గోరటి శ్రీనివాసులు, చిన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కుంటలను పరిశీలించిన తహసిల్దార్ మాలతి...

**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 28 ( మన వార్త ప్రతినిధి)** చిన్నశంకరపేట మండలంలోని ఖాజాపూర్ గ్రామ శివారులోని కావేరి ఐరన్ పరిశ్రమ యాజమాన్యం చెరువులు కుంటలను ఆక్రమించి కంపెనీ నుండి వచ్చే దస్టును చెరువు కుంటల్లో నింపేస్తున్నారని గ్రామ ప్రజల ఫిర్యాదు మేరకు శనివారం మండల తాసిల్దార్ మాలతి ఖాజాపూర్ గ్రామ శివారులోని చెరువు కుంటలను పరిశీలించి చెరువు శిఖశీలో పరిశ్రమ యాజమాన్యం పోసిన దస్టును వెంటనే తొలగించాలని తహసిల్దార్ పరిశ్రమ యాజమాన్యానికి సూచించారు, ఖాజాపూర్ గ్రామానికి చెందిన కొంతమంది రైతులు పరిశ్రమ కాలుష్యంతో తమ పంట పొలాలు దెబ్బతింటున్నాయని చాలా ఇబ్బందుల గురవుతున్నట్లు హైకోర్టును ఆశ్రయించడంతో తహసిల్దార్ మాలతి పరిశ్రమ సమీపంలోని కుంటలను పరిశీలించారు, రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు,కాలుష్యంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారతో కలిసి మరోసారి తనిఖీ చేసే పూర్తి నివేదికను హైకోర్టు ఆదేశాల మేరకు ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజు, పరిశ్రమ సిబ్బంది, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మృతుడు రామావత్ సక్రు నాయక్ కుటుంబానికి భరోసా

**–రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్...**

**కల్వకుర్తి ఫిబ్రవరి 28 మన వార్త ప్రతినిధి** కడ్తాల్ మండల కేంద్రంలోని పెద్ద వేము లోని భావి తండా కు చెందిన రమావత్ సక్రు నాయక్ నిన్న సాయంత్రం మృతి చెందడం జరిగింది. మాజీ సర్పంచ్ శ్వేతా భూనాథ్ నాయక్ ద్వారా సమాచారం తెలుసుకున్న లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్తాల్ మండల మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ తన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ నుండి రమావత్ సక్రు నాయక్ కుటుంబానికి అండగా నిలిచి ధైర్యం చెప్పి ఎలాంటి అవసరం ఉన్నా సహాయ సహకారాలు చేయడానికి తాను ఉన్నామని భరోసా కల్పించి సక్రు నాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మృతుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి తన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరపున 5000 రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది. అలాగే స్థానిక సర్పంచ్ గోపి నాయక్ 4000 రూపాయలను రమావత్ సక్రు నాయక్ కుటుంబానికి అందించారు. ఇట్టి మొత్తాన్ని సక్రు నాయక్ కుటుంబా సభ్యులకు 9000 రూపాయలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కడ్తాల్ మండల కేంద్రంలో నిరుపేదలకు అనాధలకు అభాగ్యులకు ఆపదలో ఆదుకునే ఏకైక వ్యక్తి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్తాల్ మండలమాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ కు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైసిగండి సర్పంచ్ ప్రేమ జోహార్ లాల్ నాయక్ మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ ఉపసర్పంచ్ గోపాల్ నాయక్ నాయకులు లక్ష్మణ్ మోహన్ నరేష్ శ్రీకాంత్ శివ గోపాల్ రాజు శీను నాయకులు తదితరులు పాల్గొన్నారు



## గ్రామీణ ఉపాధి హామీ పురోగతిపై సమీక్ష సమావేశం...

**–వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించిన గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య ఐఏఎస్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు పురోగతిపై పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ స్థాయిలో 10 మందికి తక్కువ మంది పనివారితో పనులు కొన సాగిస్తున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపిడిఓలు) , ఉపాధి హామీ అదనపు కార్యక్రమ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష జరిపారు. గ్రామాల్లో ఎక్కువ మంది ఉపాధి హామీ పని వారు పనిలోకి తీసుకు రావడం , ప్రగతిలో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయడం , లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. తదుపరి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఇందిరమ్మ గృహనిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ వేతనాలు,మెటీరియల్ చెల్లింపుల లక్ష్యాలను సమయానికి పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు , ఉపాధి హామీ అదనపు కార్యక్రమ అధికారులు పాల్గొన్నారు.




# ఘనంగా టైలర్స్ డే వేడుకలు...




**జమ్మికుంట, ఫిబ్రవరి 28( మన వార్త ప్రతినిధి ):**టైలర్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని జమ్మికుంట టైలర్స్ అషోసియేషన్ అధ్వర్యంలో గాంధీ చౌరస్తా లో ఘనంగా నిర్వహించారు. కుట్టుమిషన్ ను కనిపెట్టిన టైలర్ పితామహుడు విలియం ఎల్లాస్ హౌ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మెన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్),వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ (జావిద్) పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నేతన్న నేసిన వస్త్రాలను మనిషికి తగ్గట్లు వినియోగ దారుల అభిరుచికి అనుగుణంగా దుస్తులను కుట్టడం ఒక మంచి కళ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు కుసుమ శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కనుకుంట్ల మహేశ్వర్, ప్రధానకార్యదర్శి తుమ్మ మల్లికార్జున్, కోశాధికారి ఎలగందుల శ్రీహరి, టైలర్ అసోసియేషన్ సభ్యులు: సత్యం, వేముల రాయమల్లు,రవిందర్, మహేందర్,సుధాకర్ ,వీరాస్వామి,రజినీకర్, సతీష్, శ్రీనివాస్, శ్రీధర్, సజ్జు,రమ, సుజాత ,వనిత,లక్ష్మీ ప్రసన్న,నేహ,మానస,రజిత. తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో నాటిన చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి...



**–మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్ డిమాండ్....**

**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 28 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం శాలిపేట గ్రామంలో ఉపాధి హామీ పథకంలో నాటిన చెట్లను కోసివేయడం జరిగింది. ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలను పెంచి రోడ్డుకు ఇరువైపులా గతంలో నాటడం జరిగిందని ప్రభుత్వం చెట్లను పెంచడానికి అనేక నిధులను వెచ్చించి చెట్లను పెంచితే ఈరోజు చెట్లను గ్రామపంచాయతీ వారు ఎవరికి తెలియకుండా నరికి వేయడం సరైన పద్ధతి కాదని చిన్న శంకరంపేట మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు . చెట్లను పెంచడం ద్వారా గ్రామంలో స్వచ్ఛమైన వాతావరణశీ ఉంటుందని సురక్షితమైన ఆక్సిజన్ లభిస్తుందని అలాంటి చెట్లను ఈరోజు నరికి వేయడం సరైనది కాదని దీనిపై అధికారులు స్పందించి దీనికి కారణమైన వారిపై మరియు పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ విషయం పట్ల పై అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## మత్స్యగిరీంద్రస్వామి ఆలయంలో పనులు కల్పించాలని రజకుల నిరాహార దీక్ష

**శంకరపట్నం:ఫిబ్రవరి28 (మనవార్త ప్రతినిధి)** శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి ఆలయంలో అనాదిగా వస్తున్న సంప్రదాయం ప్రకారం తమ కులవృత్తి పనులు కల్పించాలని డిమాండ్ చేస్తూ రజకులు శనివారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు తెలంగాణ రజక సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రాచకొండ నరేష్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో ఉన్న ఈ ఆలయంలో వివాహాలు జరుగుతున్నప్పుడు పోలు పోసినందుకు దక్షిణ ఇవ్వడంతో పాటు,కళ్యాణ మండపంలో జరిగే వివాహాల సందర్భంగా వంట పాత్రలు శుభ్రపరచడం,ఫంక్షన్ హాల్ ఆవరణను శుభ్రపరచడం వంటి పనులను రజకులకు అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. దేవస్థాన ఈవో సుధాకర్,చైర్మన్ కోరెం రాజిరెడ్డి స్పందించి ఆలయ పరిసరాల్లో ఏ శుభకార్యం జరిగినా రజకులకు రూ. 1500 ఇవ్వడానికి తీర్మానించడంతో రజకులు దీక్షను విరమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్,జిల్లా నాయకులు జంగంపల్లి శంకర్,గంగిపల్లి నరేష్,కొత్తగట్టు గ్రామ రజక సంఘం సభ్యులు పైడిపల్లి ప్రవీణ్,కుమార స్వామి,మునిగంటి రాజు, తిరుపతి,కార్తీక్,సారయ్య,వెంకటి,గూడెపు స్వామి,జంపయ్య,సంపత్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

## కల్వకుర్తి బ్రిలియంట్ స్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




**కల్వకుర్తి ఫిబ్రవరి 28 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ లో సైన్స్ సర్కిల్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్నిపురస్కరించుకొని శనివారం విద్యార్థులకు వివిధ పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, సృజనాత్మకతను వెలికితీసేందుకు బ్రిలియంట్ పాఠశాలలో క్విజ్ పోటీలు మరియు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. సైన్స్ మానవాళి అభివృద్ధి అనే అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సైన్స్ ప్రయోగశాలలోని పరికరాల ప్రదర్శన మరియు వైజ్ఞానిక పుస్తక ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే సైన్స్ డ్రాయింగ్ పోటీలలో విద్యార్థులు వివిధ రకాల డయాగ్రామ్స్ మరియు ఆవిష్కరణలను చిత్రాల రూపంలో ప్రదర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సైన్స్ ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు చేసిన. నృత్య ప్రదర్శనలు మరియు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న దేశవ్యాప్తంగా జరుపుకునే జాతీయ సైన్స్ దినోత్సవం శాస్త్ర విజ్ఞానానికి భారతదేశం అందించిన మహోత్తర కృషిని గుర్తు చేస్తుంది. ఈ రోజునే భారత శాస్త్రవేత్త సి.వి.రామన్ వంటి గొప్ప శాస్త్రవేత్తల స్ఫూర్తితో విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ప్రయోగ పూర్వక అభ్యసనం ద్వారానే సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు,పాల్గొని ప్రయోగాల విశిష్టతను విద్యార్థులకు వివరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అంజన్ రెడ్డి,సందీప్,షా,రాజు, సంతోష్,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టైలర్స్ డే సందర్భంగా మేరు సంఘానికి శుభాకాంక్షలు తెలిపిన మేర సంఘ అధ్యక్షుడు కొక్కు రవీందర్



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 28**సిరికొండ మండలం గ్రామానికి చెందిన మేరు కొప్పు రవీందర్ మీరు సంఘానికి ప్రెసిడెంట్గా బాధ్యతలు వహిస్తున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా దేశవ్యాప్తంగా దర్జీలకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. మన జీవితంలో దుస్తులు ముఖ్యమైన భాగం. ఆ దుస్తులను అందంగా, శ్రద్ధగా కుట్టి మనకు అందించే వారు టైలర్స్. వారి కృషి వల్లే మనం పండుగలు, వివాహాలు, ప్రత్యేక సందర్భాల్లో ఆకర్షణీయంగా కనిపిస్తాం. టైలర్ వృత్తి ఒక కళ. కొలతలు తీసుకోవడం నుంచి, డిజైన్ ఎంపిక చేయడం, ఫ్యాబ్రిక్ కట్ చేయడం, కుట్టడం వరకు ప్రతీ దశలో నైపుణ్యం అవసరం. ఆధునిక ఫ్యాషన్ ట్రెండ్స్‌కు అనుగుణంగా డిజైన్లు రూపొందిస్తూ వినియోగదారుల అభిరుచులకు తగిన విధంగా సేవలు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు వేలాది మంది ఈ వృత్తిని ఆధారంగా చేసుకుని జీవిస్తున్నారు. చిన్న టైలర్ షాపులు అనేక కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నాయి. మహిళలు కూడా పెద్ద ఎత్తున ఈ రంగంలోకి వచ్చి ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు. టైలర్స్ డే సందర్భంగా దర్జీల సేవలను గుర్తించి వారికి గౌరవం తెలియజేయాలని ప్రజలు కోరుతున్నారు. వారి కష్టానికి తగిన గుర్తింపు, ఆదాయం, సామాజిక భద్రత కల్పించాలని సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఈ సందర్భంగా టైలర్లందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. వారి కళ మరింత అభివృద్ధి చెంది, సమాజంలో మరింత గౌరవం పొందాలని ఆకాంక్షిద్దాం. అని మేరు సంఘ ప్రెసిడెంట్ కొక్కు రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మండలం మేరు సంఘం ప్రెసిడెంట్ కొక్కు రవీందర్, సెక్రటరీ రెబ్బ రమేష్, క్యాషియర్ రామగిరి నారాయణ, మరియు మండల్ కార్యవర్గ సభ్యులు మండల్ మీరు బంధువులు టైలర్స్ డే సందర్భంగా అందరూ పాల్గొన్నారు.

# ఇల్లందకుంట పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు..




**ఇల్లందకుంట, ఫిబ్రవరి 28( మన వార్త ప్రతినిధి):**ఇల్లందకుంట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముందుగా పాఠశాలలోని కిచెన్ గార్డెన్ సందర్శించి విద్యార్థులు సాగుచేసిన కూరగాయలు ఆకుకూరలు చూసి విద్యార్థులతో ముచ్చటించారు. తదుపరి పాఠశాలలో నిర్వహించిన సైన్స్ డే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ మోడల్స్ ని చూసి విద్యార్థులను అభినందించారు. కె. వీణ ప్రణతి సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ బాల బాలికలపై లైంగిక వేధింపులు జరిగితే ఫిర్యాదు చేసినట్లయితే ఫోక్సో చట్టం ద్వారా శిక్షించబడతారని, మాదక ద్రవ్యాలు వాడకూడదని వాటిని అమ్మిన, కొన్న చట్టరీత్యా నేరమని తెలిపారు. మైనర్ బాల బాలికలు వాహనాలు నడిపినట్లయితే చట్టరీత్యా నేరమని, వాహన లైసెన్స్ రావాలంటే 18 సంవత్సరాలు నిండాలని, రాష్ డ్రైవింగ్ చేయకూడదని, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, హెల్మెట్, వాహన ఇన్సూరెన్స్ అన్ని పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. బాల కార్మికులు ఎక్కడైనా పనిచేసినట్లయితే వెంటనే ఫిర్యాదు చేయాలని తెలిపారు. పి.బి. కిరణ్ కుమార్ సీనియర్ సివిల్ జడ్జ్, సబ్ కోర్టు హుజరాబాద్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న బాల బాలికలపై లేదా గ్రామంలో ఉన్నటువంటి బాలబాలికలపై మరియు మహిళలపై లైంగిక వేధింపులు జరిగినట్లయితే ఫోక్సో చట్టం ద్వారా శిక్షించబడతారని అలాగే బాల బాలికలు శ్రద్ధగా చదువుకొని చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, చెడు వ్యసనాలకు బానిస కాకూడదని, మాదకద్రవ్యాలు, లైంగిక వేధింపులు, చెడు వ్యసనాలు అలవర్చుకోకూడదని తెలిపారు. స్మార్ట్ ఫోన్ వల్ల అనేక నష్టాలు ఉన్నాయని ఇంస్టాగ్రామ్, ఫేస్ బుక్ వాటిని ఉపయోగించకూడదని, వాట్సాప్ లో వచ్చేటువంటి గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా వచ్చిన ఫోన్ కాల్స్ రిసీవ్ చేసుకోకూడదని, లింకులు ఓపెన్ చేయకూడదని, ఓటీపీలు చెప్పకూడదని అలా చేసినట్లయితే మన ఫోన్ హ్యాక్ అవుతుందని మనకు సంబంధించిన బ్యాంక్ అకౌంట్, మన వివరాలు అన్నీ ఎదుటి వ్యక్తికి తెలిసిపోతాయని చాలా జాగ్రత్తగా ఉండాలని,అదే విధంగా మీ తల్లిదండ్రులకు చెప్పాలని సూచించారు. మీకు తెలిసిన లేదా మీ గ్రామంలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే వెంటనే స్పందించి అట్టి వివాహాలను నిలుపు చేయడానికి ప్రయత్నించాలని మరియు పోలీస్ కి ఫిర్యాదు చేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ ఇలాంటి విషయాలను మీ స్నేహితులకు, మీ బంధువులకు ప్రోత్సహించకూడదని చెప్పారు. ఇల్లంతకుంట ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా పాఠశాల స్థాయిలో విద్యార్థులందరూ చట్టపరమైనటువంటి అంశాలను తెలుసుకొని ఉండాలని, క్రమశిక్షణగా చదువుకోవాలని, మాదకద్రవ్యాలను వినియోగించకూడదని, చెడు అలవాట్లను ఏర్పర్చుకోకూడదని ఒకవేళ మాదకద్రవ్యాలు వినియోగించినట్లయితే అట్టి వ్యక్తిని అనుమానించి లేదా ఎవరి ద్వారా అయినా తెలుసుకొని మూత్ర పరీక్ష చేసినట్లయితే 30 రోజుల వరకు కూడా అనుమానితుడి మూత్ర పరీక్షలో మాదకద్రవ్యాలు తీసుకున్నట్లయితే తెలుస్తుందని, మైనర్ విద్యార్థులు వాహనం నడపకూడదని ఒకవేళ నడిపినట్లయితే తల్లిదండ్రులపై కఠినమైన శిక్షలు ఉంటాయని, నడిపినటువంటి మైనర్ విద్యార్థికి కూడా శిక్షలు ఉంటాయని తెలిపారు. ఇల్లందకుంట మండల తాసిల్దార్ బి. భాస్కర్, ఇల్లందకుంట గ్రామ సర్పంచ్ దార సురేష్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్మీన్ మరియు ఉపాధ్యాయులు జయ ప్రకాష్,వేణు, సమ్మిరెడ్డి,అన్నపూర్ణ, సత్యం,సురేష్,సిహెచ్. రామకృష్ణ,రాధిక రాణి, లావణ్య ,శంకర్,ఐలయ్య,ఉమాదేవి, దేవేందర్, స్రవంతి, పరమేశ్వర్, విశ్వతేజ మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం సమావేశం...



**జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 28(మనవార్త )**జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయకోటి రాజన్న భూపాలపల్లి జిల్లాలోని పలు కార్యమాలలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణ మాట్లాడుతూ గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉన్నప్పుడు ఏదైతే బైలాస్ అని అలనాటి రాష్ట్ర అధ్యక్షులు పుస్తె బాబురావు సమక్షంలో నాయి కోటి రాజు కి నాయకత్వం ఇవ్వడం జరిగింది. అప్పటినుండి మరి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా నాయి కోటి రాజన్న రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగిస్తున్నారు. కానీ కొందరు వ్యక్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండల అధ్యక్ష కార్యదర్శులు మరియు రేషన్ డీలర్లు పెద్ద సంఖ్యలో హాజరై భూపాల్ పల్లి జిల్లా కేంద్రంలో రేషన్ డీలర్ల ఆత్మీయ సమ్మేళనంలో మన రాష్ట్ర అధ్యక్షులు నాయకుడి రాజుగారు రేషన్ డీలర్లను ఉద్దేశించి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన 5000 రూపాయల గౌరవైద్యంతో పాటుగా కమిషన్ పెంపు విషయాలపై మరియు లేటుగా జిల్లాల నుండి కమిషన్ లేటుగా వస్తున్నందున వాటిపై మరియు రేషన్ డీలర్ల యొక్క ముఖ్యమైన అంశాలపై సుదీర్ఘంగా ప్రసంగించడం జరిగింది. రేషన్ డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి అన్నారు. అదేవిధంగా అతి తొందర్లోనే రేషన్ డీలర్ల ఉద్యమ కార్యాచరణం ఏర్పాటు చేస్తామని తెలియపరచడం జరిగింది.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన తెలంగాణ మోడల్ పాఠశాల విద్యార్థులు...




**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 28 ( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో సోషల్ ఫోరం సహకారంతో మాడల్ ఐక్యరాజ్యసమితి సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లాలోని 28 పీఎం శ్రీ పాఠశాలల నుండి 56 మంది విద్యార్థులు హాజరయ్యారు 56 దేశాల ప్రతినిధులుగా పాల్గొని ఆ దేశాల తరఫున చర్చలో పాల్గొన్నారు, సమావేశంలో పాల్గొని ప్రసంగించినటువంటి తెలంగాణ మోడల్ పాఠశాల చిన్న శంకరంపేటకు చెందిన ఆర్తి చంద్ర 9 వ తరగతి, అభిజ్ఞ 9వ తరగతి, చైతన్య 9వ తరగతి, ముగ్గురు విద్యార్థులు గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలంగాణ మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ వాణి తెలిపారు, రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ వాణి తో పాటు సిబ్బంది గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో పాఠశాల కేంద్రం ముగ్గురు విద్యార్థులు గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందని విద్యార్థులు ముందు ముందు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థుల ఎంపికకు కృషిచేసిన సిబ్బందికి విద్యార్థులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు ఎంపికైన విద్యార్థులను ఆమె అభినందించారు.

## మార్చి మూడు న ఇల్లందకుంట రామాలయం మూసివేత..

**ఇల్లందకుంట, ఫిబ్రవరి 28, (మనవార్త ప్రతినిధి):**మార్చి మూడు న ఇల్లందకుంట రామాలయం మూసివేఇస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. మార్చి 3, మంగళవారం చంద్ర గ్రహణం పురస్కరించుకుని ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని మూసివేస్తున్నట్లు ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు, ఈఓ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రహణ ప్రభావం దృష్ట్యా ఉదయం 7:00 గంటలకే ఆలయ ద్వారాలు మూసివేస్తామని తెలిపారు. మరుసటి రోజు ఉదయం ఆలయ శుద్ధి, సంప్రోక్షణ అనంతరం 10:00 గంటలకు భక్తులకు దర్శనాలకు అనుమతిస్తామన్నారు. హోలీ వసంతోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం 9 గంటలకు స్వామివారు గ్రామ దేవాలయం నుండి ఊరేగింపుగా బయలుదేరి ప్రధాన దేవాలయమునకు ప్రవేశించనున్నట్లు,అనంతరం ఉదయం 10 గంటలకు స్వామివారికి నిత్య నిధితో పాటు వసంతోత్సవము, డోలోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ..



**కరీంనగర్, ఫిబ్రవరి 28( మన వార్త ప్రతినిధి):** బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో టేబుల్ క్యాలెండర్ ను కరీంనగర్ లో మహాత్మ జ్యోతిబాపూలే మైదానంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి పరుశురాం గౌడ్ , జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ జ్యోతి బాపులే మైదానంలో జ్యోతిబాపూలే , సావిత్రిబాయి పూలే విగ్రహాలు నెలకొల్పాలని అప్పటి బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు గంగుల కమలాకర్ కు , కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కు , కలెక్టర్ కు , మున్సిపల్ కమిషనర్ కు పళ్ళుమార్లు వినతి పత్రం ఇచ్చిన కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉన్నట్టుగా వినతి పత్రం చెత్తకుండీలకే పరిమితమే తప్ప రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారైనా కొత్తగా ఎన్నుకోబడిన మునిసిపల్ మేయర్ ఈ జ్యోతిబాపూలే మైదానంలో ఆది దంపతుల విగ్రహాలు నెలకొల్పాలని పత్రికా ముఖంగా విన్నవించుకుంటున్నామని తెలిపారు. మొన్న జరిగిన నాగ కర్నూల్ లో కుమ్మెర జాతరలో బీసీలపై దాడి చేసి మరణానికి కారణం అయినటువంటి అగ్రకుల రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారందరినీ కఠినంగా శిక్షించాలని దానికి సహకరిస్తున్న ఎమ్మెల్యేలను రాజకీయ నాయకులు రాజీనామా చేయాలని కోరారు. ఈరోజు మేరు కులవృత్తుల సందర్భంగా టైలర్స్ డే శుభాకాంక్షలు తెలిపి మేరు సంఘ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు , బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాదాసు సంజీవ్ , జిల్లా కార్యదర్శి వాయిల రాజకుమార్ , ఉపాధ్యక్షులు మంతెన కిరణ్ , దుప్పటిపల్లి మురళి , యువజన సంఘం పట్టణ అధ్యక్షులు కాసరాజు, విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బోయిని ప్రశాంత్ , కొత్తపల్లి మండల అధ్యక్షులు పిసర రాజశేఖర్ , ప్రధాన కార్యదర్శి కుంట చంద్రయ్య , ఆశిష్ గౌడ్ పురుషోత్తం తోపాటు బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ గడ్డపై బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవడం ఖాయం...



**జమ్మికుంట/ హుజూరాబాద్,ఫిబ్రవరి28( మన వార్త ప్రతినిధి):**కొన్ని రోజులుగా కౌశిక్ రెడ్డి వివిధ చానెల్ లో ఇచ్చిన ఇంటర్వ్యూలు చూస్తుంటే అతనికి మతి స్థిమితం పూర్తిగా కోల్పోయినట్టు మెదడు మోకాలిలోకి వచ్చి,వ్యక్తిగత ఇమేజ్ కోసం అధికారులను దూషించడం,ఆపై తన మాటే నెగ్గాలి అన్నట్టుగా ప్రవర్తిస్తున్నాడని కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణల్లో ఒక్కటి కూడా నిజం లేదని,అవన్నీ బోగస్ ముచ్చట్లనీ అన్నారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. శనివారం నాడు హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 98 మంది లబ్ధిదారులకు 36 లక్షల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను 5 మండలాల పరిధిలోని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మాట్లాడితే కేసులు పెడుతున్నారని అనే కౌశిక్ రెడ్డి తన కేసుల విషయంలో ప్రజల కోసం కొట్లాడితేనో,ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటేనో కేసులు పెట్టలేదని,వ్యాపారస్తులను,ఇక్కడున్న ఇసుక క్వారీల యజమానులను,ప్రతి ఒక్కరిని బెదిరించి అక్రమాలకు పాల్పడితే వారే స్వచ్ఛందంగా పోలీసు స్టేషన్ కి వెళ్లి కేసులు పెట్టారని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి,సంక్షేమం సమపాళ్లగా ప్రజలకు అందిస్తున్నామని,ప్రజా ప్రభుత్వంలో హుజురాబాద్ లో ఏ ఎన్నిక జరిగినా ప్రజల తీర్పు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందని,ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయగా దాన్ని జీర్ణించుకోలేని కౌశిక్ రెడ్డి ఆగం ఆగం అవుతున్నారని అన్నారు. ఇకపై హుజురాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ ఉండదని భూస్థాపితమయ్యిందని అన్నారు. ఒక మహిళ అధికారిని పట్ల ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సోషల్ మీడియాలో ట్రోల్ చేయడంపై అతని సంస్కారానికే వదిలేస్తున్నామని అన్నారు. మళ్ళీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పోలీసులకు ట్రైనింగ్ ఇస్తా అనడం కాదు ముందుగా మీ కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావు ఎవరితో ఎలా మాట్లాడాలో నేర్పలేదాఅని ఈ విషయంలో కౌశిక్ రెడ్డి ట్రైనింగ్ తీసుకోవాలని సూచించారు. కౌశిక్ రెడ్డి ఒక ముస్లిం అధికారినీ పట్టుకొని కులం పేరుతో దూషించింది నిజం కాదా అని,ఈ విషయంపై కేటీఆర్ హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీ స్టాండ్ ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు ప్రణవ్. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే కేటీఆర్,హరీష్ రావు మద్దతు ఇస్తున్నారా అని ప్రశ్నించారు? తక్షణమే హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కౌశిక్ రెడ్డి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని,వైస్ చైర్మన్ అంజలి,కౌన్సిలర్లు,మార్కెట్ చైర్మెన్ లు,దేవాలయ చైర్మెన్ లు,డైరెక్టర్లు,మండల,పట్టణ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,యువజన విభాగం నాయకులు,బ్లాక్ కాంగ్రెస్,మైనారిటీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కళ్యాణం కమనీయం శ్రీవారి నిత్య కళ్యాణ...



**-స్వర్ణగిరి మాడవీధుల్లో శ్రీనివాసుని తిరువీధి ఉత్సవం...**

**-శోభాయమనంగా జల నారాయణుడికి నక్షత్ర హారతులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28** తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవ స్థానంలో శనివారం రోజు ఉదయం 7 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మనీ మాయ శోభిత స్వర్ణ భరణములతో పరిమళ భరిత పుష్పమాలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ అష్ట లక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతాలు అనగా పసుపు సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను నయనానందకరంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ అర్చక స్వాములు కర్పూర మంగళ హారతులను సమర్పించారు. ఉదయం 10:30కు శ్రీవారికి పట్టుపితంరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలతో అలంకరించి నిత్య కళ్యాణం మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యుల దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు నేటి సాయంత్రం ఆలయ తిరుమల వీధులలో స్వర్ణగిరీష్యుని ఊరేగించగా స్వర్ణగిరి మాడవీధులు గోవింద నామాలతో మారు మోగాయి. శనివారం సందర్భంగా ఆలయానికే ఆకర్షణీయంగా నిలిచిన జల నారాయణస్వామి వారికి నక్షత్ర మంగళహారతులను ఆలయ అర్చక స్వాములు సమర్పించారు. ఈరోజు శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## ఫోన్ వాట్సాప్ మెసేజ్ కు స్పందించిన మున్సిపల్ చైర్మన్..



**జమ్మికుంట, ఫిబ్రవరి 28( మన వార్త ప్రతినిధి):**ఫోన్ వాట్సాప్ మెసేజ్ కు మున్సిపల్ చైర్మన్ స్పందించి వార్డును సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 26వ వార్డు హరితనగర్ కు చెందిన మరుముల్లా శ్రీవేణీ నూతన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) కు వారు నివసిస్తున్న గృహ పరిసరప్రాంతానికి విద్యుత్ దీపాలు మరియు సరియగు రోడ్డు డ్రైన్ నిర్మాణం లేదని తమ యొక్క తండ్రి క్యాన్సర్ పేషెంట్ అని నిత్యం ఆసుపత్రి కి తీసుకువెళ్లాలడనికి ఇబ్బంది గా ఉంది అని చైర్మన్ ఫోన్ కి మెసేజ్ రూపకంగా తెలియపరచగా చైర్మెన్ వెంటనే సంధించి వారియొక్క పరిస్థితి అర్థంచేసుకుని వారి నివాసాన్ని సందర్శించి వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), స్థానిక కౌన్సిలర్ దిడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

## బీరప్పగడ్డ నివాసి కుటుంబానికి అండగా నిలిచిన ఇర్షాద్ ఖాన్(ఉప్పల్ ఖాన్)




**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఫిబ్రవరి 28, మనవార్త.** ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) టీమ్ సభ్యుడు అత్యంత సన్నిహితుడు అయిన రాజు తండ్రి లక్ష్మణ్ ని పరామర్శించడానికి ఉప్పల్ టీఎక్స్ హాస్పిటల్‌కు వెళ్లిన ఇర్షాద్ ఖాన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీరప్పగడ్డ ప్రాంతానికి చెందినవారు ఇటీవల ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రాజు కుటుంబం మా కుటుంబానికి చిన్నప్పటి నుంచే ఎంతో ఆప్తంగా ఉంది. ఈ క్లిష్ట సమయంలో వారికి ధైర్యం చెప్పడం నా బాధ్యతగా భావించాను. ఆసుపత్రిలో వైద్యులను, హాస్పిటల్ మేనేజర్‌ను కలిసి రోగి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు తెలుసుకుని, ప్రత్యేక శ్రద్ధతో చికిత్స అందించాలని విజ్ఞప్తి చేశాను. రాజుకు ధైర్యం చెబుతూ, మీరు బలంగా ఉండండి, ఆయన త్వరలోనే కోలుకుంటారు అని నమ్మకం కలిగించాను. అలాగే కుటుంబానికి తక్షణ సహాయంగా కొంత ఆర్థిక సహాయం అందజేశాను. "మీకు ఎప్పుడైనా, పగలు లేదా రాత్రి ఏ సమయంలో అయినా సహాయం అవసరమైతే నన్ను సంప్రదించండి. నేను ఎప్పుడూ మీ కుటుంబానికి అండగా ఉంటాను" అని హామీ ఇచ్చాను. అలాగే రోగి భార్య, కుమార్తెను కలిసి, ఈ కష్టకాలంలో నేను ఎల్లప్పుడూ మీతోనే ఉంటానని, మీ కుటుంబానికి పూర్తి మద్దతు అందిస్తానని భరోసా కల్పించాను అని అన్నారు.

## విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్రసాంకేతిక రంగాలపై మక్కువ పెంచుకోవాలి



**వేములవాడ ఫిబ్రవరి 28 (మన వార్త )**విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్ర సాంకేతిక రంగాలపై మక్కువ పెంచుకోవాలనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు... శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, వాణి విద్యాలయంలో సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనలను ఆయన సందర్శించి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. విద్యార్థులు రూపొందించిన శాస్త్రీయ నమూనాలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ప్రాజెక్టులు, ఆధునిక సాంకేతికత మోడళ్లను ఆసక్తిగా పరిశీలించారు. ప్రతి స్టాల్ వద్ద ఆగి విద్యార్థులతో మాట్లాడి వారి ఆలోచనా విధానాన్ని తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని విప్ అన్నారు.. భవిష్యత్తులో దేశ అభివృద్ధికి శాస్త్ర సాంకేతిక రంగం కీలకమని, చిన్ననాటి నుంచే పరిశోధనా మనస్తత్వం అలవర్చుకోవాలని సూచించారు. శాస్త్రీయ దృక్పథం ప్రతి విద్యార్థి జీవితంలో భాగమవ్వాలని, ప్రశ్నించే స్వభావం పెంపొందించుకోవాలని సూచించారు. సైన్స్ అనేది పుస్తకాలకే పరిమితం కాకుండా, దైనందిన జీవితంలో సమస్యలకు పరిష్కారాలు కనుగొనే సాధనమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విద్యార్థులకు డైట్ చార్జీలో కాస్మోటిక్ చార్జీలను పెంచి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను వారి వద్ద ఉంచుకొని విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకువస్తున్నారని తెలిపారు.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సరిపడా టీచర్ల నియామకాన్ని ముఖ్యమంత్రి డీఎస్సీ ద్వారా నియమించారని తెలిపారు.. 200 కోట్లతో తెలంగాణ రాష్ట్రంలో ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు.. విద్య కమిషన్ చైర్మన్ మూడు రోజుల క్రితం దేశంలో వివిధ రాష్ట్రాల్లో పర్యటించి విద్యా విధానంలో మార్పులకు పలువురు సూచనలు తీసుకొని ఒక నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిపారు..

## కోరపల్లి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు..




**జమ్మికుంట, ఫిబ్రవరి 28( మన వార్త ప్రతినిధి):**జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట మండలం లోని కోరపల్లి ఉన్నత పాఠశాలలో శనివారం రోజున సైన్స్ మేలాను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సివి రామన్ చిత్ర పటానికి పూలతో ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమానికి కోరపల్లి ప్రాథమిక పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు గుడిమిల్ల బలరాం ముఖ్యఅతిథిగా, న్యాయ నిర్ణనేతగా విచ్చేసి విద్యార్థులు తయారు చేసినటువంటి ఎగ్జిబిట్లను పరిశీలించి అందులో నుండి నాలుగు ఉత్తమ ఎగ్జిబిట్లను ఎంపిక చేశారు. ప్రాథనోపాధ్యులు, ఉపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయులను మరియు విద్యార్థులను అభి నందించారు. అనంతరం ఉత్తమ ఎగ్జిబిట్లను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు శ్రీ పెండెం శ్రీనివాస్, బయలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు రవి కాంత్ రాజు గైడ్ టీచర్లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమములో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజయ్య, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలయ్య వివేక్ ఆత్రేయ కాంబో హాట్ టాపిక్..





**హైదరాబాద్** గాడ్ ఆఫ్ మాసెస్‌గా అభిమానుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం వరుస విజయాలతో టాలీవుడ్‌లో దూసుకుపోతున్నారు. గత కొన్నేళ్లుగా ఆయన నటించిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధించడంతో బాలయ్య మార్కెట్ మరింత బలపడింది. మాస్ ఇమేజ్, ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను అలరిస్తూ నిర్మాతల ఫస్ట్ ఛాయిస్‌గా మారారు. ఈ నేపథ్యంలో బాలకృష్ణకు సంబంధించిన మరో ఆసక్తికర ప్రాజెక్ట్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. యువ దర్శకుడు వివేక్ ఆత్రేయతో బాలయ్య సినిమా దాదాపు ఖరారైనట్లు ప్రచారం వినిపిస్తోంది. విభిన్నమైన కథలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వివేక్ ఆత్రేయ, ఈసారి బాలయ్య మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా భారీ కథను సిద్ధం చేసినట్లు సమాచారం. కథ వ్యాప్తి చాలా పెద్దదిగా ఉండటంతో దీనిని ఒకే భాగంగా తీసుకురావాలా, లేక రెండు భాగాలుగా రూపొందించాలా అన్న అంశంపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. అధికారిక ప్రకటన వెలువడకపోయినా, ప్రాజెక్ట్ స్థాయి మాత్రం భారీగా ఉండబోతుందనే టాక్ బలంగా వినిపిస్తోంది. ఇదిలా ఉండగా, బాలకృష్ణ ఇప్పటికే దర్శకుడు గోపిచంద్ మలినేనితో మరో చిత్రం చేస్తున్నారు. మొదట ఈ కథ పీరియాడికల్ నేపథ్యంతో మహారాజు పాత్రలో బాలయ్య కనిపించనున్నారని వార్తలు వచ్చినప్పటికీ, బడ్జెట్ పరిమితుల కారణంగా కథలో మార్పులు చేసినట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రంలో బాలయ్య ముంబై బ్యాక్‌డ్రాప్‌లో మాఫియా డాన్ పాత్రలో కనిపించనున్నారని ప్రచారం సాగుతోంది. ఈ ప్రాజెక్ట్ మార్చి 5న ప్రారంభం కానుండగా, దసరా సందర్భంగా విడుదల చేయాలని మేకర్స్ యోచిస్తున్నట్లు సమాచారం. మలినేని స్టైల్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కనుందని చెబుతున్నారు. మరోవైపు, బాలయ్య□వివేక్ ఆత్రేయ కాంబినేషన్ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ నిర్మించనున్నట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. మాస్ హీరో బాలయ్యను సాఫ్ట్, భావోద్వేగ కథలకు పేరుగాంచిన వివేక్ ఆత్రేయ ఎలా కొత్త కోణంలో చూపిస్తారో అన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. వివేక్ ఆత్రేయ ఇప్పటికే బ్రోచేవారెవరురా, అంటే సుందరానికి వంటి చిత్రాలతో తన ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. క్లీన్ కామెడీ, భావోద్వేగాలకు ప్రాధాన్యం ఇచ్చే కథన శైలితో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అలాంటి దర్శకుడు ఇప్పుడు బాలయ్య మాస్ ఇమేజ్‌ను ఎలా మలుస్తారో చూడాలని సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక గతంలో వివేక్ ఆత్రేయ సూపర్ స్టార్ రజనీకాంత్కు ఒక కథ వినిపించారనే ప్రచారం కూడా వినిపించినప్పటికీ, దానిపై ఎలాంటి అధికారిక సమాచారం లేదు. మొత్తానికి బాలయ్య–వివేక్ ఆత్రేయ కలయిక నిజమైతే, ఇది బాలకృష్ణ కెరీర్‌లో వినూత్నమైన, విభిన్నమైన ప్రాజెక్ట్‌గా నిలిచే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. అధికారిక ప్రకటన కోసం ఇండస్ట్రీతో పాటు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు' వెబ్ సిరీస్ రివ్యూ




**హైదరాబాద్** రాజీవ్ కనకాల, వాసంతిక ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు' వెబ్ సిరీస్ విడుదలకు ముందే మంచి ఆసక్తిని రేకెత్తించింది. చాలా కాలం తర్వాత ప్రముఖ యాంకర్ ఉదయభాను కీలక పాత్రలో తిరిగి నటించడంతో ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆకర్షణ ఏర్పడింది. ప్రచార వీడియోలు కూడా సస్పెన్స్, భావోద్వేగాల మేళవింపుతో ఉండటంతో అంచనాలు పెరిగాయి. ఈ సిరీస్ ప్రస్తుతం జీ ఫైవ్ వేదికగా ప్రసారం అవుతోంది. క్రైమ్, భావోద్వేగం, మిస్టరీ అంశాలను కలగలిపిన ఈ కథ ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుందో పరిశీలిద్దాం. కథ పరంగా చూస్తే, నెల్లూరులో కిరాణా దుకాణం నడుపుకుంటూ సాధారణ జీవితం గడిపే మధ్యతరగతి తండ్రి ప్రసాద్ రావు పాత్రలో రాజీవ్ కనకాల ఒదిగిపోయారు. తన కూతురంటే ప్రాణంగా చూసుకునే తండ్రి ఆమె కోసం ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉంటాడు. అలాంటి ఇంటి వాతావరణంలో పెరిగిన కుమార్తె హైదరాబాద్‌లో ఉద్యోగం రావడంతో అక్కడికి వెళుతుంది. కొన్నాళ్ల తర్వాత అకస్మాత్తుగా ఆమె ఫోన్ స్విచ్ ఆఫ్ కావడం, ఆ తర్వాత ఆమె మరణించిన వార్త తెలిసిపోవడం కథలో కీలక మలుపు. ఆమె మరణం వెనుక అసలు కారణమేంటి? ఈ కేసును దర్యాప్తు చేసిన పోలీస్ అధికారి రెబెకా పాత్రలో ఉదయభాను ఎలా ముందుకు సాగింది? తన కూతురి మరణానికి కారణమైన వారిని ప్రసాద్ రావు ఎలా గుర్తించాడు? అన్నదే కథా సారాంశం. దర్శకుడు మొదటి ఎపిసోడ్ నుంచే ఉత్కంఠను నిలబెట్టే ప్రయత్నం చేశాడు. కూతురు కనిపించకపోవడం, తండ్రి ఆవేదన, పోలీసుల గాలింపు వంటి సన్నివేశాలు సహజంగా నడుస్తాయి. కొన్నిచోట్ల కథనం సినిమాటిక్‌గా అనిపించినా, భావోద్వేగాలు బలంగా ఉండటం వల్ల ప్రేక్షకుడు కథలో లీనమవుతాడు. ముఖ్యంగా క్లైమాక్స్‌లో వచ్చే ట్విస్ట్ సిరీస్‌కు హైలైట్‌గా నిలుస్తుంది. మొత్తం ఆరు ఎపిసోడ్లు మాత్రమే ఉండటం, ఒక్కో భాగం అరగంటలోపే ముగియడం వల్ల కథ ఎక్కడా నెమ్మదించదు. ఉత్కంఠను చివరి వరకు నిలబెట్టడంలో దర్శకుడు సఫలమయ్యాడు. నటీనటుల విషయానికి వస్తే, రాజీవ్ కనకాల ఈ సిరీస్‌కు ప్రధాన బలం. మధ్యతరగతి తండ్రి బాధను హృదయాన్ని తాకేలా వ్యక్తీకరించారు. వాసంతిక తన పాత్రలో సహజ నటనతో మెప్పించింది. ఉదయభాను ఇంటెన్స్ పోలీస్ అధికారిగా గంభీరతను చూపించారు. గాయత్రి భార్గవి సహా ఇతర నటీనటులు కూడా తమ పాత్రలకు న్యాయం చేశారు. సాంకేతికంగా చూస్తే, నేపథ్య సంగీతం ఈ మిస్టరీ థ్రిల్లర్‌కు ప్రాణం పోసింది. సన్నివేశాల ఉత్కంఠను పెంచడంలో సంగీత దర్శకుడి పని స్పష్టంగా కనిపిస్తుంది. ఛాయాగ్రహణం కథా వాతావరణానికి తగ్గట్టుగా ఉంది. నిర్మాణ విలువలు కూడా మెరుగ్గా కనిపిస్తాయి.

## ధోనికి హౌసింగ్ బోర్డు నోటీసులు




**రాంచీ** భారత క్రికెట్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనికు ఊహించని పరిణామం ఎదురైంది. జార్ఖండ్ స్టేట్ హౌసింగ్ బోర్డు అధికారులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. మైదానంలో వివాదాలకు దూరంగా, మిస్టర్ కూల్ కెప్టెన్‌గా పేరు తెచ్చుకున్న ధోనికి నోటీసులు రావడం అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. జార్ఖండ్‌లోని హర్మూ రోడ్ ప్రాంతంలో గృహ అవసరాల నిమిత్తం ధోని ఒక నివాస స్థలాన్ని కేటాయింపుగా పొందినట్లు సమాచారం. ఆ స్థలాన్ని కేవలం నివాస ప్రయోజనాల కోసమే ఉపయోగించాలని హౌసింగ్ బోర్డు షరతులు విధించింది. అయితే ఆ ప్రాంగణంలో వాణిజ్య కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఇటీవల వెలుగులోకి వచ్చాయి. ప్రత్యేకంగా అక్కడ ఒక వైద్య నిర్ధారణ కేంద్రం నిర్వహిస్తున్నారనే సమాచారంతో బోర్డు దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో అధికారులు విచారణ చేపట్టి ధోనికి వివరణ కోరుతూ నోటీసులు జారీ చేశారు. ఇది తుది అవకాశమని, తగిన సమాధానం అందించాల్సిందిగా సూచించినట్లు తెలిసింది. ఒకవేళ ఆరోపణలు నిజమని తేలితే ప్లాట్ కేటాయింపును రద్దు చేసే అవకాశముందని అధికార వర్గాలు స్పష్టం చేశాయి. హౌసింగ్ బోర్డు చైర్మన్ సంజయ్ లాల్ పాశ్వాన్ మాట్లాడుతూ గృహ అవసరాల కోసం మాత్రమే ఈ స్థలాన్ని కేటాయించామని, వాణిజ్య కార్యకలాపాలపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా నోటీసులు పంపించామని తెలిపారు. ధోని ఒక్కరికి మాత్రమే కాకుండా అదే ప్రాంతంలో ప్లాట్లు పొందిన మరికొందరిపై కూడా ఇలాంటి ఆరోపణలు వచ్చినందున వారికి కూడా నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. క్రికెట్ చరిత్రలో భారత జట్టుకు మూడు అంతర్జాతీయ టైటిళ్లు అందించిన ఏకైక కెప్టెన్‌గా గుర్తింపు పొందిన ధోని ప్రస్తుతం ఈ వ్యవహారంపై ఎలా స్పందిస్తారో అన్నది ఆసక్తిగా మారింది. అభిమానులు మాత్రం ఇది త్వరలోనే పరిష్కారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## వరల్డ్ కప్ ఫేవరెట్ల లిస్టులో భారత్ లేదట షాక్ ఇచ్చిన గావస్కర్..




**కొలకతా** పొట్టి ప్రపంచకప్ ఉత్కంఠభరిత దశకు చేరుకుంటున్న వేళ భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ చేసిన వ్యాఖ్యలు క్రీడావర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టైటిల్ ఫేవరెట్ల జాబితాలో భారత్‌కు స్థానం లేదని ఆయన స్పష్టం చేయడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. ప్రస్తుతం సెమీఫైనల్ రేసులో ఉన్నప్పటికీ టైటిల్ గెలిచే అవకాశాలు మాత్రం ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా జట్లకే ఎక్కువగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. సూపర్–8 దశలో పరిస్థితులను పరిశీలిస్తే భారత్, వెస్టిండీస్ జట్లు సెమీస్ బెర్త్ కోసం పోటీ పడుతున్నాయి. మార్చి 1న కొలకతా వేదికగా జరిగే కీలక పోరు ఫలితం సెమీఫైనల్ సమీకరణాలను ప్రభావితం చేయనుంది. అయినప్పటికీ గావస్కర్ విశ్లేషణలో దక్షిణాఫ్రికా జట్టు సమగ్ర ప్రతిభను ప్రదర్శిస్తూ ఇప్పటివరకు ఓటమి లేకుండా జైత్రయాత్ర కొనసాగించడాన్ని ప్రధాన కారణంగా చూపించారు ఇక ఇంగ్లండ్ జాతీయ క్రికెట్ జట్టుపై ప్రశంసలు కురిపించిన గావస్కర్, ఆ జట్టులో స్పిన్, పేస్ బౌలింగ్ విభాగాలు సమతుల్యంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రారంభంలో తడబడినా ఆ తర్వాత శ్రీలంక, పాకిస్థాన్‌లపై స్పిన్ పిచ్‌లలో సాధించిన విజయాలు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచాయని విశ్లేషించారు. తన దృష్టిలో దక్షిణాఫ్రికా జాతీయ క్రికెట్ జట్టు మరియు ఇంగ్లండ్ జట్లే అసలైన ఫేవరెట్లు అని, భారత్ కంటే ఈ రెండు జట్లకే కప్పు గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఒక జాతీయ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. గావస్కర్ వంటి దిగ్గజం భారత్‌ను తక్కువ అంచనా వేయడంపై అభిమానుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. అయితే తుది ఫలితాలు మైదానంలోనే తేలనున్నాయి.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,** Email:Mana vaartha tg. Daily@gmail.com

## శాంతి నగర్ నిర్మల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సైన్స్ ఫెయిర్ వేడుకల.....



**వేములవాడ ఫిబ్రవరి 28 (మన వార్త )**శాంతి నగర్ స్థానిక నిర్మల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం సైన్స్ ఫెయిర్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా =వజ. ాతీ. తెరిసా హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు =వజ. ాతీ. అరసి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సైన్స్ ఫెయిర్‌లో సిస్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించేందుకు సిరిసిల్ల లయోలా పాఠశాల విద్యార్థులు కూడా హాజరై కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు. విద్యార్థులు భౌతిక, రసాయన, జీవశాస్త్ర రంగాలకు సంబంధించిన పలు వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. నీటి శుద్ధి పరికరం, సాంద్రత, గాలి కాలుష్య నివారణ పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం వంటి సమాజానికి ఉపయోగపడే అంశాలపై రూపొందించిన మోడళ్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి. సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత, ఇన్నోవేషన్ మరియు శాస్త్ర సాంకేతిక రంగాలపై అవగాహన పెంపొందుతుందని తల్లిదండ్రులు అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవానికి సింగిరెడ్డి పద్మారెడ్డికి ఆహ్వానం



**-మార్చి 4,5,6 తేదీలలో ప్రారంభ ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు...**
**-సింగిరెడ్డి కి ఆహ్వాన పత్రిక అందించిన ఆలయ కమిటీ సభ్యులు...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఫిబ్రవరి 28, మనవార్త.**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పివెన్టి కాలనీలో నిర్మిస్తున్న శ్రీ భూనీళ వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు మార్చి 4,5,6, తేదీలలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనాలని బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి నీ ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ బోడుప్పల్, పీర్జాదిగూడ ప్రజలు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవాలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రలు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దారిలో ఇలా నడిచేది ఎలా..

**-ఫుట్ పాత్ లో అడ్డంగా....**
**-అధికారుల నిర్లక్ష్యం....**

**జమ్మికుంట, ఫిబ్రవరి 28( మన వార్త ప్రతినిధి):**రైల్వే వంతెన పైన నడక దారిలో పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వంతెన పైన వాహనాలు సరియైన పద్ధతిలో వెళ్ళడానికి పోలీసులు,మున్సిపల్ అధికారులు డివైడర్ రూపంలో ఎర్రటి రంగుతో కూడిన ప్లాస్టిక్ దిమ్మేలు ఏర్పాటు చేశారు. కొద్ది రోజుల క్రితం వాటిని ఇసుక ట్రాక్టర్లు,వాహనాలు డీ కొట్టడంతో వగికి వనికిరాకుండా పోయాయి. వాటిని రోడ్డు మద్యల నుండి తొలగించి నడక దారిలో వేశారు. పనికి



రానివాటిని నడక దారిలో నుండి నెలలు గడుతున్నా తొలగించక పోవడంతో పాదచారులు ప్రజలు నడవలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాదచారులు నడవలేక వాహనాల రద్దీ ఉన్న ప్రధాన రహదారిపై నడుస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. దీని వలన పాదచారులు సురక్షితంగా నడవలేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రోడ్డుపై నడవవలసి వస్తుందని,ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి దారిలో ఉన్న పనికిరాని ట్రాఫిక్ నియంత్రణ దిమ్మలను తొలగించి పాదచారులు సురక్షితంగా నడవడానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న డీఐఈఓ గోపాల..!

**-ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్న డిఐఈఓ గోపాల్....**
**-కాసుల కక్కుర్తి వేటలో డిఐఈఓ గోపాల్...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఫిబ్రవరి 28, మనవార్త.**హనుమకొండ జిల్లాలో ప్రైవేట్ కాలేజీలు నడపాలంటే ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిన అవసరం లేదని డిస్టిక్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గోపాల్ ను ప్రసన్నం చేసుకుంటే సరిపోతుందని పెద్ద ఎత్తున గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈయనను ప్రసన్నం చేసుకొని భారీగా కాసులు ముట్ట చెప్పితే ఒకే అనుమతితో ఎన్నో బ్రాంచీలు నడుపుకోవడానికి అనుమతులు ఇస్తాడని ఈయనపై చాలానే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ అనుమతులతో పని లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కళాశాలల




యాజమాన్యాలకు గాడ్ ఫాదర్ మరెవరో కాదు హనుమకొండ డీఐఈఓ గోపాల్ అనే ప్రచారం జరుగుతుంది. ఒకే అనుమతితో 2 నుంచి 3 కాలేజీలు నడుపుతున్నారు. 100పిట్ రోడ్డు సమ్మయ్య నగర్ లో ఉన్నటువంటి ప్రతిభ, భీమారంలోని అవని జూనియర్ కళాశాల ఒక్కటే అనుమతి ఉండగా మరో కళాశాల నడుపుతున్నారు. డీఐఈఓ కాసుల కక్కుతితో చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రచారం జరుగుతుంది. అనుమతులు లేని కళాశాలపై సంబంధిత జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని, అలాగే విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న డిఐఈఓ గోపాల్ పై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, పలు విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు.

# మార్చి 1 నుండి మారనున్న నిబంధనలు




**న్యూఢిల్లీ** ప్రతి నెల మొదటి తేదీకి కొన్ని ఆర్థిక, పరిపాలనా నిబంధనలు మారడం సాధారణమే అయినా, ఈ ఏడాది మార్చి 1 నుంచి దేశవ్యాప్తంగా సామాన్యుల జీవితాలపై ప్రత్యక్ష ప్రభావం చూపే పలు కీలక మార్పులు అమల్లోకి రానున్నాయి. గ్యాస్ ధరల సవరణల నుంచి రైల్వే టికెటింగ్ విధానం, మొబైల్ సిమ్ వినియోగ నియమాల వరకు పలు అంశాలు మారనున్న నేపథ్యంలో ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ఈ మార్పులు నెలవారీ ఖర్చులపై ప్రభావం చూపే అవకాశముండటంతో “మీ జేబుకు చిల్లు పడనుందా?” అనే చర్చ మొదలైంది. ప్రతి నెల ఒకటో తేదీన చమురు మార్కెటింగ్ సంస్థలు ఇంధన ధరలను సమీక్షిస్తాయి. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, ముడి చమురు ధరల మార్పులు, డాలర్ మారకం విలువ ఆధారంగా గ్యాస్ మరియు ఇతర ఇంధనాల ధరలు సవరించబడతాయి. మార్చి 1 నుంచి వంటగ్యాస్ సిలిండర్ ధరల్లో మార్పు వచ్చే అవకాశం ఉందని వాణిజ్య వర్గాలు చెబుతున్నాయి. అదే విధంగా వాహనాలకు వినియోగించే సి ఎన్ జి, గృహ అవసరాల పి ఎన్ జి, విమాన ఇంధనం ధరల్లో కూడా సవరణలు జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ మార్పులు రవాణా ఖర్చులను ప్రభావితం చేసి పరోక్షంగా నిత్యావసర వస్తువుల ధరలపైనా ప్రభావం చూపవచ్చు. ఇక రైల్వే ప్రయాణికుల కోసం భారతీయ రైల్వే కొత్త సాంకేతిక విధానాన్ని అందుబాటులోకి తీసుకువస్తోంది. ఇప్పటి వరకు వినియోగంలో ఉన్న అన్‌రిజర్వ్డ్ టికెటింగ్ సిస్టమ్ యాప్‌ను నిలిపివేసి, దాని స్థానంలో ‘రైల్ వన్’ అనే నూతన వేదికను ప్రవేశపెట్టనుంది. మార్చి 1 నుంచి సాధారణ టికెట్లు బుక్ చేసుకునే వారు ఈ కొత్త వేదిక ద్వారానే టికెట్లు పొందాల్సి ఉంటుంది. మరింత వేగవంతమైన సేవలు, సులభమైన వినియోగం, డిజిటల్ చెల్లింపుల సౌకర్యం వంటి అంశాలతో ఈ మార్పు ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉండనుందని అధికారులు చెబుతున్నారు. సైబర్ నేరాలు, మోసపూరిత సందేశాలను అరికట్టేందుకు కేంద్ర టెలికాం శాఖ కఠిన చర్యలకు సిద్ధమైంది. మార్చి 1 నుంచి ‘సిమ్–బైండింగ్’ విధానం తప్పనిసరి కానుంది. అంటే వినియోగదారులు తమ ఫోన్‌లో ఉపయోగించే ప్రతి సందేశ యాప్ ఖాతాను ఆ ఫోన్‌లో యాక్టివ్‌గా ఉన్న సిమ్ కార్డుతో అనుసంధానం చేయాలి. దీని ద్వారా నకిలీ ఖాతాలు, మోసపూరిత కార్యకలాపాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ మార్పులన్నీ ఒకవైపు పారదర్శకత, భద్రత, సాంకేతిక మెరుగుదల దిశగా అడుగులుగా భావించినా, మరోవైపు సాధారణ ప్రజల నెలవారీ ఖర్చులపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అందువల్ల మార్చి నెల ఆరంభం నుంచే కొత్త నిబంధనలను గమనిస్తూ, వాటికి అనుగుణంగా ఆర్థిక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచిస్తున్నారు.

# ఎక్కువ క్రెడిట్ కార్డులు లాభమా నష్టమా?




**హైదరాబాద్** మీ దగ్గర ఒకటి కంటే ఎక్కువ క్రెడిట్ కార్డులు ఉన్నాయా? అయితే వాటి ప్రభావం మీ క్రెడిట్ స్కోర్‌పై ఎలా ఉంటుందో తెలుసుకోవడం అత్యంత కీలకం. చాలామంది ఎక్కువ క్రెడిట్ కార్డులు ఉంటే స్కోర్ ఆటోమేటిక్‌గా పడిపోతుందని భావిస్తారు. అయితే ఆర్థిక నిపుణుల ప్రకారం ఇది పూర్తిగా అపోహ మాత్రమే. వాస్తవానికి మొత్తం క్రెడిట్ పరిమితి పెరగడం వల్ల వినియోగ నిష్పత్తి తగ్గి, క్రెడిట్ స్కోర్ మెరుగుపడే అవకాశముంది. ఉదాహరణకు, నెలకు రూ.50,000 ఖర్చు చేసే వ్యక్తికి మొత్తం క్రెడిట్ పరిమితి రూ.5 లక్షలు ఉంటే, అతని వినియోగం ఆరోగ్యకరంగా కనిపిస్తుంది. ఈ వినియోగ నిష్పత్తి తక్కువగా ఉండటం స్కోర్‌కు అనుకూలంగా పనిచేస్తుంది. లైఫ్‌టైమ్ ఫ్రీగా ఇచ్చే కార్డుల విషయంలో కూడా జాగ్రత్త అవసరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రారంభంలో ఆకర్షణీయంగా కనిపించినా, కాలక్రమేణా మీ ఖర్చు అలవాట్లు మారితే అవి పనికిరాకపోవచ్చు. కొన్ని కార్డులు నిష్క్రియంగా మారితే మోసాలకు గురయ్యే ప్రమాదం కూడా ఉంటుంది. కాబట్టి ఉపయోగంలో లేని కార్డులను సమీక్షించి అవసరమైతే మూసివేయడం మంచిదని సూచిస్తున్నారు. అదే సమయంలో ఎక్కువ క్రెడిట్ పరిమితి ఉండటం వల్ల తెలియకుండానే అధికంగా ఖర్చు చేసే ఉచ్చు కూడా ఉంటుంది. “పరిమితి ఉంది కదా” అనే భావనతో అదుపు తప్పిన ఖర్చులు చేయడం ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తుంది. అయితే సరైన ప్రణాళికతో ఉపయోగిస్తే బహుళ కార్డులు ప్రయోజనకరంగా మారవచ్చు. ఒక కార్డు ప్రయాణ రివార్డులకు, మరొకటి నగదు రాయితీలకు, ఇంకొకటి విదేశీ ఖర్చులకు ఉపయోగపడేలా స్పష్టమైన ఉద్దేశ్యంతో వినియోగిస్తే లాభదాయకం. ప్రతి నెల పూర్తి బిల్లు చెల్లించడం, గడువు తేదీలను ఆటోమేటిక్ చెల్లింపులతో నిర్వహించడం, ఖర్చులను సమీక్షించడం వంటి అలవాట్లు ఉన్నవారికి మూడు నుంచి ఐదు కార్డులు సాధారణంగా నిర్వహించదగినవిగా భావిస్తారు. అయితే మీకు మీ మొత్తం క్రెడిట్ పరిమితి తెలియకపోతే, తరచూ చెల్లింపులు మిస్ అవుతుంటే, లేదా బిల్లింగ్ సమయంలో ఒత్తిడి పెరుగుతుంటే అది మీ వద్ద కార్డులు ఎక్కువగా ఉన్న సంకేతమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మొత్తంగా సరైన సంఖ్య అనేది వ్యక్తిగత ఆర్థిక నియంత్రణ, ఖర్చు అలవాట్లు, చెల్లింపు క్రమశిక్షణపై ఆధారపడి ఉంటుందని వారు చెబుతున్నారు.